ప్రజాశక్తి

Vol. 3, no. 20

(Nov. 17, 1943)

బెజవాడ, 1943

Record no. 683

Prajāśakti

Vol. 3, no. 20

(Nov. 17, 1943)

Bejavāḍa, 1943

0-2-0 Regd. No. M. 4486

ప్రజాశక్తి

భారత కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 3 సంచిక 20	: సంపాదకవర్గం : మద్దుకూరి చంద్రశేఖరరావు (సం) కంభంపాటి సత్యనారాయణ	★	పుచ్చలపల్లి సుందరయ్య తుమ్మల వెంకటరామయ్య చలసాని వాసుదేవరావు	బుధవారం 17-11-43



టోజో చేతిలో కీలుబొమ్మ బోసు

స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్యాంగం కమ్యూనిస్టు పార్టీ

— పుచ్చలపల్లి సుందరయ్య

నేడు ప్రతి దేశభక్తుని ఎదుర్కొనే సమస్యలు: మన ప్రజలను కరువుకాటకాలనుండి ఏరకంగా కాపాడుకుంటాం? జపానుఫాసిస్టు ప్రమాదాన్నుండి దేశాన్ని యేవిధంగా రక్షించుకుంటాం? బ్రిటిషు ప్రభుత్వపుచేతులనుండి జాతీయప్రభుత్వాన్ని, దేశ స్వాతంత్ర్యాన్ని ఎలా గుంజుకుంటాం?

కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమం

కమ్యూనిస్టుపార్టీ యీసమస్యాపరిష్కారం కోసం, దేశస్వాతంత్ర్య సంపాదనకోసం ఒక కార్యక్రమం యిచ్చింది. దానిప్రకారం పని చేస్తూ ఉంది.

1. రైతులను, కూలీలనురైతు-కూలీసంఘాలలో విరివిగా చేర్పించి, రైతు-కూలీ సామరస్యంతో అధికపంటలను పండించాలి.

2. పట్టణ కార్మికులను ట్రేడ్‌యూనియనులలో చేర్పించి, ఎక్కువ గుడ్డలు, యితర వస్తువులను విరివిగా తయారుచేయించాలి.

3. పండినపంటలను, ప్రజలకుఅవసరమైన వస్తువులనన్నీ ప్రజలకు అందుబాటులో ఉండే ధరలకు కంట్రోలు చేయాలి. వాటిని ప్రజలకు అందజేయడానికి, మధ్య వర్తకులు లాభాలకోసం దాచివేయకుండా చూడదానికి ఆహారకమిటీలు ఏర్పరచి పనిచేయాలి. దీనికోసంప్రతిగ్రామంలోను, పట్టణంలోను ప్రజారక్షణదళాలను ఏర్పరచి వేలకొలది వాలంటీర్లను తరిఫీదు చేయాలి.

4. మన దేశ సరిహద్దులను జపాను ప్రమాదాన్నుండి కాపాడుతూ ఉన్న మన సైన్యానికి కావలసిన తిండి, గుడ్డ, ఆయుధాలు సరఫరా చేయడమేగాక, సైన్యానికి—ప్రజలకు అన్యోన్య సహకార సంబంధాలు కలిగేటట్టు చేయాలి. సైన్యాన్ని అన్నివిధాల బలపర్చాలి.

5. విద్యార్థి, యువజన, స్త్రీ-బాలసంఘాల నేర్పరచి, వాటి ద్వారా వేలకొలదిమందిని ప్రజాజీవితంలో పాల్గొనేటట్లు చేసి, మనలను యెదుర్కొనే ప్రస్తుతసమస్యలను పరిష్కరించడానికి పనిచేయించాలి.

6. దేశంలోని వివిధ రాజకీయ పార్టీలు కలిసి, దేశరక్షణకోసం, దేశ స్వాతంత్ర్యం కోసం పనిచేయాలి. ముఖ్యంగా కాంగ్రెసు—ముస్లింలీగ్ కలిసి పనిచేయాలి. కాంగ్రెసు. ముస్లింలీగ్ కోరే ముస్లిం జాతుల స్వయం నిర్ణయ హక్కును అంగీకరించాలి. ముస్లిమ్ లీగ్ కాంగ్రెసు నాయకుల విడుదలకోసం పని చేయాలి. అలా కాంగ్రెసు-ముస్లింలీగులు పని చేసినప్పుడే ఒకరిమీద ఒకరికి ఉన్నఅనుమానాలుపోయి భారతదేశంలో నిజమైన ఐక్యత ఏర్పడుతుంది. అప్పుడే వివిధజాతులు సమాన స్వాతంత్ర్యా లనుభవిస్తూ, ఐచ్ఛికంగా భారత రాజకీయ సమాఖ్యను ఏర్పాటుచేసుకోగలవు.

ఒక్కమాటలో చెప్పాలంటే, కాంగ్రెసు నాయకుల విడుదలకోసం, కాంగ్రెసు—లీగ్ ఐక్యతకోసం, ప్రజల తిండికోసం, జపాను ఫాసిస్టు ప్రమాదాన్నుండి దేశరక్షణకోసం, జాతీయప్రభుత్వం, దేశ స్వాతంత్ర్యాలకోసం ప్రజ లందరు కలిసి పనిచేయాలి, ఇదే కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం.

కమ్యూనిస్టు వ్యతిరేకుల కార్యక్రమమేమిటి?

కాంగ్రెసు ఫాసిస్టు సంస్థ; జపానుకు అనుకూలము; కాంగ్రెసును అణచివేస్తేనే భారత దేశానికి స్వాతంత్ర్యం వస్తుందని - రాయిస్టులు చెప్పుతారు.

జపాను సైన్యాలను మనదేశం మీదికితెచ్చి స్వాతంత్ర్యం సంపాదిస్తానంటాడు బోసు, అతనిముఠా ఫార్వర్డుబ్లాకు.

"అంతర్జాతీయ పరిస్థితులలో పూర్తి మార్పు వస్తేనే; రష్యా - జర్మనీలమధ్య, చైనా - జపానుల మధ్య సంధికుదిరితేనే; బ్రిటిషు సైన్యం యుద్ధంలో ఓడిపోయి, భారత దేశం యుద్ధరంగంగా మారినప్పుడేమనమే మైనా చేయగలము"ని - జయప్రకాశ్ వాదన (ఈవ్యాసాన్ని "ఆగస్టు 9" అనే తన రహస్య పత్రికలో గాంధీజయంతి ఉత్సవసందర్భంలో వ్రాశాడు.)

భారతదేశంమీదికి జపానుసేనలు వస్తేనే స్వాతంత్ర్యం వస్తుంది; కాంగ్రెసు నాయకులు బయటఉంటే, ఈ కార్యక్రమాన్ని అడ్డగిస్తారు; కాబట్టి వారు జైళ్ళలోనే ఉండాలి; ప్రతిష్టంభన కొనసాగుతూనే ఉండాలి — ఇది కాంగ్రెసు సోషలిస్టుపార్టీ వారి ప్రచారం.

ఈ ముఠాలన్నీ ఆంధ్రదేశంలోకూడ నేడు పనిచేస్తున్నాయి. ఈ కార్యక్రమాన్ని ఖండించి, ఇది కాంగ్రెసు కార్యక్రమంకాదు, దేశస్వాతంత్ర్యానికి దారితీయదు, జపాను బానిసత్వానికి దారితీస్తుందని ప్రజలకు కమ్యూనిస్టుపార్టీ ఎత్తి చూపుతూంది. అందుచేతనే ఈ ముఠాలన్నీ కమ్యూనిస్టుపార్టీకి వ్యతిరేకంగాపనిచేస్తున్నాయి. కొంతమందికాంగ్రెసు వాదులు, విద్యార్థులు, యువకులు వీరి వలలో పడడం విచారకరం. ఈముఠాలు నేడు ఆంధ్రలో చేసేపని ఏమంటే:

1. కమ్యూనిస్టులను తిట్టడం. కమ్యూనిస్టులు రాయలసీమ డబ్బు తిన్నారనీ, ప్రభుత్వంవద్ద లంచాలు తింటున్నారని, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. అలా వ్రాసే "జమీన్‌రైతు" "ములుకోల" పత్రికలను ప్రజలలో పంచుతున్నారు.

2. స్త్రీ ఉద్యమాన్ని పెంపొందిస్తూ ఉన్న కమ్యూనిస్టుల పైన, కమ్యూనిస్టు స్త్రీలపై పచ్చి బూతులు, అబద్ధాలు వ్రాసే "ములుకోల" "జమీన్‌రైతు" లను పంచుతున్నారు. ఆబూతులు చదివి సంతోషించు తున్నారు. అలాచేయడం రాజకీయాలలో పనిచేసే సోదరీమణులందరికీ అపచారంచేయడమనే సంగతి మరచిపోతున్నారు.

3. కమ్యూనిస్టు మీటింగులలో గల్లంతు చేస్తున్నారు. కమ్యూనిస్టుల ఆఫీసుల మీద రహస్యంగా బడి ఎర్రజెండాలు కాల్చివేస్తున్నారు. ఒంటిరిగా వెళ్ళే కమ్యూనిస్టులను కొట్టడం, తిట్టడంచేస్తున్నారు.

4 కమ్యూనిస్టులుచేసే ప్రతిపనికీ అడ్డం వస్తున్నారు. వారు పనిచేసే రైతుసంఘాలను, యువజన సంఘాలను, విద్యార్థి సంఘాలను ఇతర ప్రజాసంస్థలను విచ్ఛిన్నం చెయదానికి ప్రయత్నిస్తున్నారు. ఆవిధంగా ప్రజలలో చీలికలు తీసుకువస్తున్నారు.

కమ్యూనిస్టు వ్యతిరేకులు నేడు ఆంధ్ర దేశంలో చేసే పని యిది.

వ్యాసం ప్రారంభంలోమాపార్టీ కార్యక్రమాన్ని గురించిచెప్పాను. ఇందుకొన్ని విషయాలను కాంగ్రెసువాదులంగీకరించపోవచ్చు. అలాంటివిషయాలపై చర్చించవచ్చు. తమ కార్యక్రమాన్ని ప్రజలకు నచ్చజెప్పవచ్చు. అంతేగాని,యుద్ధప్రయత్నాలకువ్యతిరేకంగా, జపానుకు అనుకూలంగా, పనిచేసే ముఠాలతో కలియడం, కమ్యూనిస్టుపార్టీపై అవి చేసే తప్పుడు ప్రచారానికి తోడ్పడడం, స్వాతంత్ర్యానికి దారితీయదు. కాంగ్రెసుకు బలం చేకూర్చదు. ఇదేరీతిగా పనిచేస్తే తామిదివరకు కాంగ్రెసు వారమని సంపాదించుకున్న పేరుకూడా పోగొట్టుకుంటారు. కాంగ్రెసుకు కళంకం తెచ్చే పనులు చేసే వారిని ప్రజలు కాంగ్రెసు వాదులుగా గుర్తించరు.

రష్యా - చైనాలలో

సోవియట్‌రష్యాలో కూలీరైతురాజ్యాన్ని, ఒక నూతన సమాజాన్ని - సోషలిస్టు సమాజాన్ని - ఒక నూతన జీవితాన్నే సృష్టించింది కమ్యూనిస్టుపార్టీ.

సోవియటు రష్యా జర్మను ఫాసిజాన్ని తరిమి తరిమి కొట్టుతూ, ప్రపంచ ప్రజలందరూ ఫాసిస్టు దాస్యంక్రింద క్రుంగకుండా కాపాడిందంటే, ఆ గౌరవం కమ్యూనిస్టు పార్టీదే.

ఈ రోజు యూరప్‌లో వివిధదేశ ప్రజలు జర్మనీకి వ్యతిరేకంగా తమతమ దేశాల స్వాతంత్ర్యం కోసం గెరిల్లా యుద్ధాలుగావిస్తూ ఉంటే, దానిలో ముందంజ కమ్యూనిస్టులదే. ప్రజలు అలా కలసి పనిచేయడానికి కృషి చేసింది కమ్యూనిస్టుపార్టీలే.

చైనా, గత 12 సంవత్సరాలుగా జపానుకు వ్యతిరేకంగా నిలబడి స్వాతంత్ర్యం కోసం యుద్ధం చేయగల్గినదంటే, కారణం జాతీయైక్యతే, అట్టి ఐక్యతకు కొమింటాంగు పార్టీని తీసుకు రాగలిగింది చైనా కమ్యూనిస్టుపార్టీ. జపాను వ్యతిరేక చైనాస్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖపాత్ర చైనా కమ్యూనిస్టు పార్టీ వహిస్తూంది.

భారతదేశంలో 20 సంవత్సరాలుగ స్వాతంత్ర్యంకోసం కమ్యూనిస్టుపార్టీపనిచేస్తూ ఉంది. దానినాయకులు వందలకొలది మంది సంవత్సరాలకొలది జెయిళ్లలో క్రుగ్గారు. నేటికి 700 మంది జెయిళ్లలో ఉన్నారు. అందులో 100 మంది యావజ్జీవ ద్వీపాంతర వాసశిక్షల ననుభవిస్తున్నారు. ఆపార్టీ నేడు 25000 మంది పార్టీసభ్యులతో, గొప్ప ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తూ, భారతదేశ స్వాతంత్ర్యంకోసం పనిచేస్తూఉంది.

ఆంధ్రరాష్ట్రంలో

ఆంధ్రలో గత 10 సంవత్సరాలుగ కమ్యూనిస్టుపార్టీ పనిచేస్తూంది. నేడు 5000 మంది పార్టీసభ్యులను కలిగియుంది. 800 మంది ప్రజాసేవయే తమ వృత్తిగా పెట్టుకొని, పార్టీశిక్షణక్రింద తమయావత్కాలం వినియోగించి పాటుపడుతున్నారు. వందలకొలదిమంది పార్టీ సభ్యులువేలు ఖరీదుచేసే తమయావదాస్తులను, పార్టీకి యిచ్చారు. మూలమూలగ్రామాలలో వేలకొలది సంవత్సరాలుగ అజ్ఞానంలో, జమీందార్ల, షాహుకార్ల బాధలకు వెరచి ఉన్నప్రజాసామాన్యంలో ఒక నూతనవెలుగును, ఉత్సాహాన్ని కలిగించుతున్నారు. ప్రజాఉద్యమాన్ని, స్వాతంత్ర్య ఉద్యమాన్ని నిర్మిస్తున్నారు.

గత 20 సంవత్సరాలుగ బ్రిటిషు ప్రభుత్వం తనబలాన్నంతా వినియోగించి, కమ్యూనిస్టుపార్టీని తుడిచివేయడానికి ప్రయత్నించింది. విఫలమయింది. పార్టీ ప్రజలకోసం పనిచేస్తూ వచ్చింది. కాబట్టే ఈ ప్రయత్నాలు విఫలమయ్యాయి.

ఇట్టి కమ్యూనిస్టుపార్టీని అణచడం ఎవరి తరమూకాదు.

చైనాలో కమ్యూనిస్టులను అణచడం చైనా స్వాతంత్ర్యపోరాటానికి మార్గంకాదని జంగ్-కై - షేక్ గ్రహించాలిసివచ్చింది. ఆంధ్ర కాంగ్రెసు వాదులుకూడ ఎంతత్వరగాగ్రహిస్తే మనఆంధ్రరాజకీయాలకు, భారత స్వాతంత్ర్య పోరాటానికి అంతశ్రేయస్కరం. నేడు భారత దేశంలో, కాంగ్రెసు, ముస్లింలీగు, కమ్యూనిస్టుపార్టీలు ముఖ్యరాజకీయపార్టీలు. ఇవి మూడుకలసిపనిచేస్తేనే,మనంస్వాతంత్ర్యాన్ని సంపాదించుకోగలం. ఇందులో ఏ ఒక పార్టీని బలహీనపర్చడానికి పనిచేసినా, స్వాతంత్ర్య పోరాటాన్ని బలహీనపర్చడమే. ఈ మూడు పార్టీలు బలపడేకొద్దీ స్వాతంత్ర్య పోరాటం బలపడుతుంది.

కాంగ్రెసు వాదులను మా సోదర దేశభక్తులను, మాతో భుజం భుజం కలిపి పని చేయమని కోరుతున్నాం. పరస్పరగౌరవంతో మనమంతా కలిసి మన స్వాతంత్ర్యంకోసం పనిచేద్దామని ఆహ్వానిస్తున్నాం.

బుధవారం ప్రజాశక్తి 17-11-43

లెబనాన్ కథాక్రమం

మధ్యధరాసముద్రానికి తూర్పు అంచునవుంది లెబనాన్. మొదటి ప్రపంచ సంగ్రామంలో టర్కీ సామ్రాజ్యం విచ్ఛిన్నమైనపుడు లెబనాన్, సిరియా వగైరా దేశాలు జాతిసమితి మాండేటుక్రింద, ఫ్రెంచి సామ్రాజ్యవాదుల పెత్తనంక్రింద, వుంచబడ్డాయి. అప్పటినుండి యీ దేశాల ప్రజలు నూతన బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడుతూ, తమ స్వాతంత్ర్యంకొరకు కృషిచేస్తున్నారు. లెబనాన్ విస్తీర్ణం 3800 చదరపుమైళ్ళు. జనసంఖ్య 7 లక్షలు వుంటుంది. వీరిలో అధికసంఖ్యాకులు క్రిస్టియన్లు. తరువాత ముస్లింలు హెచ్చుగావున్నారు.

మాండేటు పేరుతో సాగించబడుతున్న బానిసత్వాన్ని తొలగించుకోడానికి యీ ప్రజలు ఫ్రెంచిసామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు సాగించారు. ఫ్రాంసులో ఫాసిస్టువ్యతిరేక పీపుల్స్‌ఫ్రంటు ప్రభుత్వం ఏర్పడిన తరువాత, 1936 డిశెంబరులో, లెబనాన్—సిరియాలకు మూడుసంవత్సరాల అనంతరం స్వాతంత్ర్యం యివ్వబడుతుందని సంధి జరిగింది. ఆ గడువు పూర్తిగాకముందే ప్రస్తుత ప్రపంచ సంగ్రామం బద్దలవడం, ఫ్రెంచిసామ్రాజ్యం విచ్ఛిన్నమవడం జరిగింది.

1941 జులైలో బ్రిటీషుసైన్యాలు లెబనాన్ — సిరియాలలో ప్రవేశించాయి. అప్పుడు ఫ్రీఫ్రెంచి ప్రభుత్వానికి మధ్యప్రాచ్యంలో హైకమీషనర్‌గావున్న జనరల్ కాట్రూ మాండేటరీ పరిపాలనను రద్దుచేస్తూ, నాటినుంచి లెబనాన్ సిరియా వగైరా దేశాల సంపూర్ణస్వాతంత్ర్యాన్ని గుర్తించుతున్నామని ప్రకటించాడు. ఫ్రెంచి స్వాతంత్ర్యం కొరకు పోరాడే ప్రజలంతా యిందుకు సంతోషం వెల్లడించారు. 1941 నవంబరులో కాట్రూ లెబనాన్‌ను స్వతంత్ర ప్రభుత్వంగా గుర్తించి, తాత్కాలికప్రెసిడెంటును మంత్రులను నామినేటుచేశాడు. 1943 ఫిబ్రవరిలో కొత్త పార్లమెంటుకు ఎన్నికలు జరిగి, ప్రజాప్రతినిధులతో కూడిన మంత్రివర్గం ఏర్పడింది.

ఈ మంత్రివర్గం పార్లమెంటులో నూతన రాజ్యాంగచట్టాన్ని ప్రవేశపెట్టింది. 'ఫ్రీఫ్రెంచి' కమిటీ, మాండేటు సూత్రాలకు యిది వ్యతిరేకమని ఆక్షేపణ తెలిపింది. దీనికి లెక్కచేయకుండా లెబనాన్ పార్లమెంటు రాజ్యాంగచట్టాన్ని ఆమోదించింది. ఫ్రెంచి అధికారులు వెంటనే దేశమంతటా 'మార్షల్‌లా' ప్రకటించి మంత్రులను, అధ్యక్షుని, చట్టాన్ని బలపరచిన 48 శాసనసభ్యులను అరెస్టుచేశారు. చింతచచ్చినా పులుపు చావదట! అలాగే ఫ్రెంచి సామ్రాజ్యం నశించినా, ఫ్రెంచికమిటీలోని సామ్రాజ్యవాదుల దురాశలు పోలేదు. వెనుకటి వాగ్దానాలకు విరుద్ధంగా లెబనాన్ ప్రజల స్వాతంత్ర్యంపై దాడివెడలారు.

లెబనాన్ ప్రజలు తిరుగుబాటు చేశారనీ, ఫ్రెంచి సైన్యాలతో పోరాటం సాగుతూందనీ వార్తలు వస్తున్నాయి. సిరియా, యీజిప్టు వగైరా అరబ్ దేశాలన్నిటిలోనూ ఫ్రెంచి అధికారుల చర్యకు తీవ్రమైన అసమ్మతి బయలుదేరింది. ఈజిప్టు ప్రధాని నహస్‌పాషా యీ చర్యలకు నిరసన తెలిపాడు. ఈ తప్పును దిద్దుకోనిచో, ఫ్రాంసుతో యీజిప్టు సంబంధాలను గురించి పునరాలోచించవలసి వస్తుందని స్పష్టపరచాడు. లెబనాన్ బ్రిటీష్ రాయబారికూడా ఫ్రెంచి అధికారులకు అసమ్మతి తెలిపాడు. బ్రిటీష్ ప్రభుత్వం తామింతవరకు చేసిన వాగ్దానాలపై నిలబడుతామనీ, లెబనాన్ - సిరియాల స్వాతంత్ర్యాన్ని గుర్తించుతామనీ ప్రకటించింది.

కాటికి కాళ్లుచాచిన ముసలాడు యువకునివలే గంతులేయడం ఎలాఅసాధ్యమో, ఫ్రెంచి సామ్రాజ్య వాదుల గొంతెమ్మకోర్కెలు అలాగే నేరవేరవు. మిత్రరాజ్యాల ఆశయాలకు వ్యతిరేకమైన ఫ్రెంచి అధికారుల ఈ చర్యలు నెగ్గజాలవు. ప్రపంచమంతటా ఈదుశ్చర్యలయెడల ప్రకటించబడుతున్న నిరసనే యిందుకుసాక్ష్యం. మిత్రరాజ్యాల ప్రజలు, సోవియట్ ప్రభుత్వం, ఫ్రెంచి ప్రజాసామాన్యం, ఫ్రెంచి కమిటీలోని సామ్రాజ్యవాదులు వేసిన తప్పటడుగును సరిదిద్దడానికి కృషిచేస్తారు. లెబనాన్ స్వాతంత్ర్యాన్ని పునరుద్ధరించుతారు.

ఇందుకు లెబనాన్ ప్రజల ఐకమత్యం చక్కని అవకాశాన్ని కలిగించుతూంది. క్రిస్టియన్ నాయకులు, ముస్లింనాయకులు ఐక్యతతో తమ దేశ హక్కులకొరకు కృషిచేస్తున్నారు. లెబనాన్ ఆర్చిబిషప్ (క్రైస్తవుల మత గురువు) మఫ్టీ (ముస్లిమ్‌ల మత గురువు) ఫ్రెంచి అధికారుల చర్యలను నిరశించారు. అరెస్టు చేయబడిన లెబనాన్ మంత్రులను బలపరుచుతూ ప్రకటనలు చేసారు. ఇంతేగాదు, ఫ్రెంచి మిలటరీని క్రైస్తవులు, ముస్లిమ్‌లు లెబనాన్ ప్రజలంతా ఎదిరించుతున్నారు. ముస్లిమ్‌లు మశీదులో ప్రార్థన చేస్తున్న సమయంలో బయట క్రిస్టియన్లు సైన్యాలు రాకుండా కాపలా కాశారనే వార్త ప్రజా ఐక్యత ఎంతగాఢంగావుందో తెలుపుతుంది.

ప్రపంచ ప్రజల సానుభూతి వుంది: దేశ ప్రజలలో ఐకమత్యంవుంది: ఇంక లెబనాన్ ప్రజల అభీష్టాలను అడ్డగల వారెవరు? ఫ్రెంచి సామ్రాజ్యవాదుల ఆట కడుతుంది: లెబనాన్ స్వాతంత్ర్యం సాధించబడుతుంది.

★ మనరాజకీయాలు

పంజాబు మంత్రివర్గం తిండి దొంగలకు దాసోహం చేస్తూంది!

కంభంపాటి సత్యనారాయణ

"అతి ప్రమాదకరమైన యీ పరిస్థితిని తొలగించాలంటే, భారతీయ నాయకులతో గూడిన జాతీయ ప్రభుత్వాన్ని నిర్మించి, ఆదేశంయొక్క స్వేచ్ఛాప్రతిపత్తిని గుర్తించాలి. ఇది తప్ప మరొక పరిష్కారమార్గం లేదు. ఏధర్మసూత్రాలకై బ్రిటిష్ ప్రజలు పోరాడుతున్నారో, వాటిని ఇండియాపట్ల వర్తింపచేయాలి." అని 'రైనాల్డ్స్ న్యూస్' పత్రిక తన సంపాదకీయంలో భారతదేశ ప్రతిష్టంభనను గురించి వ్రాసింది.

సకాలంలో ఇండియా ప్రభుత్వం ఆహార సమస్యను పరిష్కరించుటకై ఎట్టిచర్య తీసుకోనందుకు 'స్పెక్టేటర్' పత్రిక తీవ్రంగా విమర్శించింది.

బ్రిటిష్‌కమ్యూనిస్టుపత్రిక వ్యాఖ్య

"డెయిలీ వర్కర్" పత్రిక సంపాదకీయ వ్యాసంలో యిలా వ్రాసింది: "30 సంవత్సరాలక్రితం భారతదేశపు రైతు పండించే పంటలో సుమారు నాల్గోవంతువరకు ఇప్పుడు క్షీణించినదని అమెరీ స్వయంగా ప్రకటించాడు. బ్రిటిష్ పరిపాలనయొక్క ఫలితాలను గురించి యింతకంటె స్పష్టమైన వ్యాఖ్యానం ఏమికావాలి?....జైళ్ళలో ఉన్న నాయకులు తమపాలసీనిమార్చుకునేపర్యంతం వారినివిడుదలచేయనని అమెరీ నిరాకరిస్తున్నాడు. కానిమరొకవైపు వారు తమలో తాము సంప్రదింపులుజరుపుకోడానికైనా స్వేచ్ఛనీయకుండా ఆటంకపరుస్తున్నాడు. ఈ పరిస్థితులలో, బాధ్యత అంతా మనమీదఉంది. ఇండియాతో మనకున్న పాతసంబంధాలను తెంచుకొని, కొత్తసంబంధాలు పెట్టుకొని, ఉభయులం కలిసి ముందుకుపోతూ, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి. అమెరీని రాజకీయంగా అనామకుణ్ణిచేయాలి. ఇదే నేడు మనఅందరి కర్తవ్యం."

ఇలాగే, "న్యూయార్క్ టైమ్సు", "నూయార్క్ పోస్టు", "న్యూరిపబ్లిక్"వంటి అమెరికన్ పత్రికలు బ్రిటిష్ ప్రభుత్వ పాలసీని తీవ్రంగా విమర్శిస్తూ వ్యాసాలు వ్రాస్తున్నాయి.

తిండిదొంగలకు భూతలస్వర్గం

ఈవిధంగా, బ్రిటన్ అమెరికా దేశాలలో భారతదేశ ప్రతిష్టంభనను అంతమొందించడానికి, ఆహారసమస్యను పరిష్కరించడానికి, విరివిగా ఆందోళన జరుగుతుంటే, యిటు మన దేశంలో యెట్టి దృశ్యం గోచరిస్తూన్నదో చూదాం. నవంబరు 1 వ తేదీన పంజాబులో జిల్లా కలెక్టర్ల సమావేశం జరిగింది. దానికి అధ్యక్షుడు ఆహారశాఖ మంత్రి బలదేవసింగ్. పంజాబులో ఎక్కడా ధరల కంట్రోలుగాని, రేషనింగుగాని, ప్రవేశపెట్టడానికి వీల్లేదని యీమంత్రిపుంగవుడు తన జిల్లాఅధికారులకు హుకుం జారీచేసి పంపించాడు. అదేరోజున యూనియనిస్టుపార్టీ సమావేశం జరిగింది. ఈపార్టీ తరఫుననే పంజాబు మంత్రివర్గం యేర్పడింది. ఇక్కడకూడా రేషనింగును, ధరల కంట్రోలును, వ్యతిరేకిస్తూ తీర్మానాలు ప్యాసయ్యాయి. ఈ సమావేశానికి అధ్యక్షత వహించినది హయత్‌ఖాన్ తివానా. ఇతడు ముస్లింలీగ్‌సభ్యుడు, పంజాబు ప్రధాని. రాష్ట్రముస్లింలీగ్ అధ్యక్షుడైన మామ్‌దూత్ నవాబుకూడా పంజాబు మంత్రివర్గ పాలసీనే బలపరుస్తూ ప్రకటన చేశాడు. నవంబరు 4 వ తేదీన సమావేశమైన రాష్ట్ర ముస్లింలీగ్ వర్కింగుకమిటీ సహితం యిట్టి నిర్ణయాన్నే చేసింది. ఈవిధంగా, పంజాబు మంత్రివర్గం తిండిదొంగలైన జమీందార్లకు దాసోహం చేస్తూంది. నవంబరు 5 వ తేదీని సమావేశమైన పంజాబు శాసనసభలో, ముగ్గురు కమ్యూనిస్టులు - ఇద్దరు యితరులు, తప్ప మిగతా సభ్యులందరు యీ పాలసీకి తాళం వేశారు. ఈవిధంగా తమకు లభించిన విజయాన్ని పంజాబు మంత్రివర్గం పూర్తిగా వినియోగించుకొంటుంది. ధరల కంట్రోలు, రేషనింగు, పనికిరాదని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తూంది. ధరల కంట్రోలు రైతులకు హానికరం అంటూ ప్రచారం చేస్తున్నారు వీరు. బెంగాల్‌లో కరువు బాధవల్ల వేలకొద్దీ ప్రజలు చనిపోతూంటే, యిటు పంజాబురాష్ట్రం తిండిదొంగలకు, జమీందార్లకు, భూతలస్వర్గం అవుతోంది. అఖిలభారత ముస్లింలీగ్ ఆమోదించిన తీర్మానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ముస్లింలీగ్ నాయకులు నిర్ణయాలు చేసుకుంటున్నారు.

బెంగాల్ దేశభక్తుల వక్రమార్గాలు

ఇక ప్రతివారం సుమారు 40 వేలమంది చొప్పున మరణించే బెంగాల్‌లో మంత్రివర్గం ఏమిచేస్తున్నదీ చూదాం. మొన్న సెప్టెంబరులో పునాసపైరు పండింది. నెలకు సుమారు $2\frac{1}{4}$ కోట్ల మణుగులు బెంగాల్ ప్రజలందరికీ కావలసియుండగా, కోతల్లో 5 కోట్లమణుగుల వరకు లభించాయి. కాని, ఇవన్నీ తిండి దొంగల రహస్యపుగిడ్డంగులకుచేర్చబడ్డాయి. ధరలు తగ్గడానికి బదులు, మణుగు రు. 40 మొదలు రు. 100 వరకు అమ్మింది. ధరల కంట్రోలు యీవిధంగా ఎందుకూ పనికిరాకుండా పోయింది. అధికారవర్గం యిలాంటి పరిస్థితుల్లో యెంత న్యాయబుద్ధితో ప్రవర్తిస్తుందో మనకు తెలుసు. ముస్లింలీగ్ మంత్రివర్గాన్ని చూద్దామా, అంటే యితరరాష్ట్రాల నుండి సప్లయిలకొరకు కేంద్రప్రభుత్వంవైపు చూస్తూ కూర్చుంది. బెంగాల్‌లో పండిన పంటను వ్యాపారస్తులు అందించకపోతారా, అనేదీమాతో వారిపై ఆధారపడి యుంది. ఎసెంబ్లీలో తమ మెజారిటీపోకుండా కాపాడుకోడానికి, యూరపియన్ సభ్యుల ఓట్లతో అధికారం చేస్తూంది. ఇటు శ్యామ్‌ప్రసాద్-హక్ ముఠా యేంచేస్తున్నారు? తమపంటను ప్రభుత్వోద్యోగస్తులకు అమ్మవద్దని రైతులలో ప్రచారంచేస్తూ, తిండిదొంగల వ్యాపారానికి తోడ్పడుతున్నారు. కాంగ్రెసుపార్టీనాయకుడైన కిరణశంకరరాయ్‌సహితం ధరల కంట్రోలును వ్యతిరేకిస్తూ, స్వేచ్ఛావ్యాపారాన్ని సమర్థిస్తూ, ఉపన్యాసాలిస్తున్నాడు.

ముందు కర్తవ్యం

ఈవిధంగా, బెంగాల్‌లో లీగ్—కాంగ్రెసు—హిందూమహాసభ (మిగత 7 వ పేజీలో)

బెంగాల్ ప్రజల జీవన్మరణ సమస్య కరువునివారణకు మిలిటరీ సహాయం

కరువు మహామారి బెంగాల్ ప్రజలను వేల్చుకు తింటూంది. ఆకలిమంటలచే మరణించే వారి సంఖ్య రోజురోజూ పెరుగుతూంది. వారానికి 40 వేలకు పైగా బెంగాల్ సోదరులను కరువు తన పొట్టబెట్టుకుంటూంది. సోవియట్ రంగంలో జరుగుతున్న బ్రహ్మాండమైన యుద్ధాలలోకంటేకూడా హెచ్చు మానవ జీవితాలను బెంగాల్ క్షామం బలిగొంటూంది. విమానాలు, బాంబులు, ఫిరంగులు — అన్నీ కలసి చేసే నష్టంకంటే భీకరమైన ఫలితాలను కలుగజేస్తూంది.

రోజురోజూ రోగాలు, అంటువ్యాధులు వ్యాపించుతున్నాయి. మరణాల సంఖ్య పెరుగుతూంది. ఆకలితో మాడుతూ, వ్యాధులచే పీడితులైన దీనులు తమ స్వగ్రామాలను వదలివేస్తున్నారు. పట్టణాలకు, నగరాలకు వెళ్ళి వీధులలో బిచ్చమెత్తుకుంటున్నారు. దారి పొడుగునా మరణించినవారి శవాలు నదులలోనూ, కాలువలలోనూ త్రోసివేయబడుతున్నాయి. ఇందువల్ల రాష్ట్రమంతటా కలరా వ్యాధి వ్యాపించి, పరిస్థితులను మరింత దుర్భరంచేయవచ్చును.

కరువు, కలరా, మురికినీరు, దుర్భరమైన పరిస్థితులను కలిగించుతున్నాయి. అందుచే బీద — భాగ్యవంతు డనే భేదం లేకుండా, బెంగాలు ప్రజానీకమంతటిని జీవన్మరణ సమస్య ఎదుర్కొంటూంది. కొలది నెలలలోనే జనాభాలో నాల్గోవంతు కృశించి, నశించిపోవచ్చు.

సమాజ జీవితమే భగ్నమయింది

బెంగాలులో నేడు కనబడేది సామాన్య కరువు కాదు. సమాజ జీవితమే భగ్నమయింది. గ్రామాలకు గ్రామాలు ఖాళీ అయిపోతున్నాయి. అనేకచోట్ల జాలరి వాళ్ళు, కళాసులు అదృశ్యమైపోయారు. బీదరైతు తన భూమిని వదలి కుటుంబంతో సహా లేచి పోతున్నాడు. అనేక రైతుకుటుంబాలు, వ్యవసాయకూలీ కుటుంబాలు ఛిద్రమైపోయాయి. తల్లులు పిల్లల్ని అమ్మివేస్తున్నారు. బాలికలు తిండికొరకు తమ శరీరాలనుఅమ్ముకొంటూ, రోగాలపాల్పడుతున్నారు. మాతృప్రేమ, కుటుంబ పవిత్రత, భార్యాభర్తలమధ్య ప్రేమ, ఇంటియందుండే ప్రీతి, గ్రామాభిమానం - వందలకొలది సంవత్సరాలనుండి ఏర్పడిన సంప్రదాయాలు మంటగలసి పోతున్నాయి. వేలు - లక్షలకొలది ప్రజలు, ఒక్క కబళం కోసం గోడు పెడుతున్నారు.

ఇదీ నేటి బెంగాల్‌స్థితి!

ఆశాకిరణం

బెంగాలును యీ దుర్భరపరిస్థితినుండి కాపాడటానికి ఒకే ఆశాకిరణం వుంది. రాబోయే శీతాకాలపు పంటలను తిండిదొంగల చేతుల్లోకి, దొంగ మార్కెట్టులలోకి పోకుండా ఆపడం; ధాన్యాన్ని కంట్రోలుచేసి ప్రజలకు అందజేయడం. ఈ కర్తవ్యం నెరవేర్చకపోతే బయటనుండి ప్రజలు ఎంత సానుభూతి చూపినా లాభంలేదు. ఎంత దిగుమతి చేసినా సముద్రంలోనీటిబొట్టుమాదిరే అయిపోతుంది. కంట్రోలుపెట్టి ప్రజలకు రేషన్ ప్రకారం తిండి అందజేయకపోతే, నేడు వేలసంఖ్యలో వున్న మరణాలు లక్షలలోకి పెరుగుతాయి.

ఇంత భీకరపరిస్థితులలోకూడ బెంగాలులో వున్న దేశభక్తుల పార్టీలు ఐకమత్యంతో పని చేయటంలేదు. వర్తకులలోను, వ్యాపారస్థులలోను హెచ్చు పలుకుబడి కలిగిన కాంగ్రెసుపార్టీ, హిందూ మహాసభ, ధాన్యం కంట్రోలు కొరకు కృషి చేయటంలేదు. కాంగ్రెస్-ముస్లింలీగ్‌లలో ఏదీకూడ ధాన్యాన్నిలైసెన్సు పొందిన కంట్రోలు ధరలకు అమ్మాలని రైతులకు విజ్ఞప్తి చేయడంలేదు. బెంగాల్ కిసాన్‌సభ, కమ్యూనిస్టుపార్టీ మాత్రమే ధరలను కంట్రోలు చేయ్యాలని, నిల్వవర్తకుల చేతుల్లోకి ధాన్యాన్ని పోనీకుండా ప్రభుత్వానికే అమ్మాలనీ, రైతులనుకోరుతున్నాయి. లేనిచో ఇదివరకు లాగానే పంట ప్రజలకు చేరకుండా నిల్వవర్తకులచేతుల్లోకి పోతుందనీ, కరువు మరింత విషమించుతుందనీ హెచ్చరించాయి.

కాని, శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ముఠా ధరల కంట్రోలును వ్యతిరేకించుతోంది. లీగ్‌మంత్రివర్గాన్ని కూలదోయడానికి ప్రయత్నించుతూ, లక్షలకొలదీ బెంగాల్ ప్రజల ప్రాణాధారమైన ధాన్యం కంట్రోలును వ్యతిరేకించుతోంది.

లీగ్ మంత్రివర్గం యీ విషమ పరిస్థితిని యెదుర్కొనడానికి అక్టోబరు 27 వ తేదీని ఒక ప్రకటన చేసింది. 90 వేల గ్రామాలలో ఆహారకమిటీలను ఏర్పరచాలని నిర్ణయించినట్లు తెలియజేసింది. రానున్న పంటలను దొంగమార్కెటులోకి పోకుండా చేయడానికి, ప్రజలకు అందునట్లు చేయడానికి, ఆహార కమిటీలు సహాయపడాలని కోరింది. వీటిలో రైతులయొక్క ప్రతినిధులు, వ్యవసాయ కూలీల ప్రతినిధులు, వర్తకుల ప్రతినిధులు, ఉద్యోగస్థులు, సభ్యులుగా వుండాలనీ, ప్రజాగౌరవాన్ని పొందేవిగా వుండాలనీ నిర్ణయించింది. ఈ కమిటీలకు ప్రజాసంస్థలు సహకారం చేస్తే, ధాన్యాన్ని కంట్రోలు చేసి, దొంగమార్కెట్టును అరికట్టి, బెంగాల్ ప్రజలను రక్షించడానికి చక్కని అవకాశముంది.

బెంగాల్ కిసాన్‌సభ యిందుకై శ్రద్ధతో కృషిచేస్తూంది. రాబోయే అమన్(శీతాకాలపు) పంటను ప్రభుత్వఏజంట్లకే అమ్మునట్లు రైతులను, జమీందార్లను ప్రోత్సహించుతోంది. అఖిలభారత కిసాన్‌సభ అధ్యక్షుడు బంకిమ్ ముఖర్జీ మాట్లాడినమీదట మైమన్‌సింగ్‌మహారాజా తన పంట నంతను ప్రజలకే అందజేయుటకు అంగీకరించాడు. అధిక పంటలు పండించడానికి 1000 ఎకరాల బంజరు భూమిని రైతుసంఘానికి యిచ్చాడు. తక్కిన జమీందార్లందరూ యీవిధంగా చేయడానికి కృషిచేస్తానని వాగ్దానం చేశాడు. నేడు పాత తగవులు కెలకడానికి, పార్టీకక్షలు సాధించడానికి సమయం కాదని దేశభక్తులంతాఅంగీకరించవలసి వుంటుందనడానికి ఇది చక్కని ఉదాహరణ.

కరువు నివారణకు మిలిటరీ సహాయం

ఇండియా సైన్యాధ్యక్షుడు జనరల్ ఆకెన్‌లెక్ కరువు నివారణకు సైన్యాలు చేస్తున్న కృషిని గురించి నవంబరు 7 వ తేదీన పత్రికా ప్రతినిధుల యెదుట వివరించాడు. అపుడే బెంగాల్‌లోవున్న కొన్ని వేలమంది సైనికులు క్షామనివారణ కార్యాలలో పాల్గొన్నారని తెలిపాడు. ఇంకా సైన్యాలు యీ పనిలో పాల్గొనడానికి దూర ప్రదేశాలనుండి కూడా రప్పించబడుతున్నా యన్నాడు. యింకా ముందుగానే యీ పనిని అప్పగించితే, సైన్యం సంతోషంతో స్వీకరించేదన్నాడు. సైన్యాన్ని బెంగాల్ ప్రభుత్వానికి సహాయం చేయాలని కోరకముందే తమంతట తామే సైన్యం నెరవేర్చిన కార్యాలను వివరించాడు.

ప్రజలకొరకు సైనికుల త్యాగం

సైన్యం 50 వేల మంది బెంగాల్ ప్రజలకు - అనగా తమకు కార్మికులుగా పనిచేసే, పురుషులు, స్త్రీలు, పిల్లలకు - పైగాతిండి పెట్టి పోషించుతోంది. రవాణా సౌకర్యాలను వృద్ధిచేయడానికి సహాయపడింది. బ్రిటిషు సైనికులకుయిచ్చే బియ్యంరేషనురద్దుచేసి, బియ్యంఖర్చు తగ్గించుకొంది. భారత సైన్యాలకు యిచ్చే బియ్యంలో మూడింట రెండుపాళ్లు తగ్గించి, దాని స్థానే గోధుమపిండి యిస్తున్నారు. భారత సైనికులకు అదివరకు రొట్టె అలవాటు లేకపోయినా సరే, రొట్టెతోనే సంతృప్తిపడి మిగతా బియ్యాన్ని తీసికోవడం తమంతతామే మానివేశారు. ఈవిధంగా బెంగాల్ ప్రజలకు హెచ్చుబియ్యం అందజేయడానికిగాను సైనికులు త్యాగం చేస్తున్నారు. స్థానికంగా కూరగాయలు, పాలు, కోళ్ళను కొనడం చాలవరకు తగ్గించివేశారు. ఇంతేగాక, సైన్యాలు తమ క్యాంపులకు సమీపంలో నివసించుతున్న ప్రజలకోసం తమ భత్యాలలోనుంచి మిగిల్చి, ఉచిత భోజనశాలలు నడుపుతున్నారు. కరువు నిధులకు విరివిగా చందాలుకూడ యిస్తున్నారు. ఈ విధంగా సైన్యాలు బెంగాల్ ప్రజల బాధలను తమవిగానే ఎంచుతూ సాధ్యమైనంత సాయం చేస్తున్నాయి.

కొత్త ఏర్పాటులు

ఆహారపదార్థాల రవాణాను నిర్వహించడంలోకూడా బెంగాల్ ప్రభుత్వానికి సాయం చేయడానికి మేజర్ జనరల్ వేక్‌లీ నియమింపబడ్డాడు. ఇతడు తూర్పు యిండియా సైన్యాధ్యక్షుడైన జనరల్ మేయిన్‌తో సంప్రదించుతూ పనిచేస్తుంటాడు.

అపుడే ఆహారపదార్థాలను 20 కరువు ప్రాంతాలకు మిలిటరీ లారీలద్వారా రవాణా చేయడం ప్రారంభమయింది. కలకత్తానుండి 6 వ తేదీన 2 వేల టన్నులను పంపామనీ, యింకముందు 3150 టన్నులను పంపుతామనీ సర్ ఆకెన్‌లెక్ తెలియజేశాడు. ప్రతి చోట సివిల్ ఉద్యోగులతోపాటు ఒక మిలిటరీ ఉద్యోగి వుండి, ఆహారపదార్థాల రవాణాకు బాధ్యత వహించుతాడు. సైన్యం ఆహార సరుకులను ట్రక్కులలోకి ఎక్కించడం, దోవలో కాపలాకాయడం, దించడం అవసరమైనచోట నిల్వఉండానికి తగిన ఏర్పాట్లుచేయడం, చేస్తూంది. సరుకును అవసరమైన ప్రదేశాలకు చేర్చిన తరువాత ప్రజలకు పంచడం అన్నిటికంటే కష్టమైన పని అని ఆకెన్‌లెక్ తెలిపాడు. ఇందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నాడు.

ఇంతేగాక కొన్ని మెడికల్ దళాలను కరువు పీడితుల ఆరోగ్యాన్ని తనిఖీ చేయడానికి నియమించారు. కొన్ని మిలిటరీ వైద్యశాలలను, వైద్యసహాయ శకటాలనుకూడ యిందుకొరకు వినియోగించ బడుతున్నాయని ఆకెన్‌లెక్ తెలియజేసాడు.

ఆహార పదార్థాలను మోసుకుపోతున్న మిలిటరీ లారీలపై బెంగాలీ—ఇంగ్లీషుభాషలలో "ప్రజలకొరకు ఆహారం" అని వ్రాయబడిన బోర్డులు కడుతున్నారు. ఇది ప్రజలలో విశ్వాసాన్ని కలుగజేస్తుందనీ, చక్కని పద్ధతి అనీ, అతడు తెలియజేశాడు. ఈ కృషిని కొనసాగించి ప్రజలకు ఆత్మవిశ్వాసం కలుగజేయడానికి కనీసం 3 నెలలు పడుతుందని ఆకెన్‌లెక్ స్పష్టపరచాడు.

ప్రజల ఇబ్బందులలో సైన్యంపాల్గొంటూ, సైన్యానికి — ప్రజలకు మధ్య సన్నిహితసంబంధం ఏర్పరచడానికి ప్రయత్నాలు యిప్పటికయినా ప్రారంభించినందుకు సంతోషం. ఇండియాలో బ్రిటిష్‌ప్రభుత్వచరిత్రలో సైన్యం పెద్దపెట్టున ప్రజలకు సాయం చేయడం, కరువు నివారణ పనులలో పాల్గొనడం యిదే మొదటిసారి. జపాన్ దురాక్రమణదారుల నుండి దేశాన్ని రక్షించడంలో ప్రజల ఆకలి మంటలను చల్లార్చడం కూడ ఒక భాగమని నేటికిగుర్తించబడింది. దేశరక్షణకు సైన్యాలు ఎంత అవసరమో, ప్రజల యిబ్బందులను తీర్చడం కూడ అంత అవసరమని ప్రభుత్వం గుర్తించక తప్పదు. దీనితోపాటు ప్రజల విశ్వాసాన్ని చూరగొంటున్న కాంగ్రెసునాయకులను జైళ్ళనుండి ప్రభుత్వం విడుదల చేయాలి. కాంగ్రెసు—లీగ్ నాయకులు మొదలగు ప్రజా ప్రతినిధులతో కూడిన జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పరచాలి. అప్పుడే క్షామాన్ని యెదుర్కొడం, యుద్ధకృషిని ప్రజాసహకారంతో వృద్ధిచేయడం సులభసాధ్యమవుతుంది. ప్రజాపార్టీలు కరువు నివారణకు కృషిచేస్తూ, జాతీయైక్యతను నిర్మించాలి. అప్పుడే జాతీయ ప్రభుత్వాన్ని గుంజుకోగల్గుతాము.

పార్టీ ఫండుకు

రు. 1800—0—0 విరాళం

కాంగ్రెస్ ఎం. యల్. ఏ. అయిన శ్రీ కాట్రగడ్డ నారాయణరావుగారు రు. 1800/- పార్టీఫండుకు విరాళంగా పంపుతూ క్రింది లేఖను వ్రాశారు. వారికి మా అభివందనాలు అందజేస్తూ లేఖను క్రింద ప్రకటించుతున్నాం.

—ఆంధ్రరాష్ట్ర పార్టీకమిటీ కార్యదర్శి.

★

కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రకమిటీ సభ్యులకు

కామ్రేడ్స్,

1930 సంవత్సరంనుండి మీ పార్టీ సభ్యులయిన చంద్రం, సుందరయ్య, కంభంపాటి సత్యనారాయణగార్లతో రాజకీయరంగంలో పరిచయము కుదిరింది. అనేక సందర్భములలో పార్టీ దృక్పథము, దానియొక్క ఫలితములను జాగ్రత్తగా పరిశీలించుచున్నాను. అనేక ప్రధాన విషయాలలో కాంగ్రెసు 'అఫీషియల్' పాలసీతో భేదించినా మీరు కాంగ్రెసును బలహీనపరచుటకు అంగీకరించకపోగా, కాంగ్రెసును విచ్ఛిన్నము చేయాలని బోసు, వారి అనుయాయులు చేసిన ప్రయత్నములను బట్టబయలుచేసి, కాంగ్రెసుకు మహోపకారం చేశారు.

ఈనాడుకూడ అలాంటి ప్రయత్నాన్నే జాతీయైక్యతావారంలో దేశమంతటా చేస్తున్నందుకు నా కృతజ్ఞత. కాదు—కాంగ్రెసువాదులందరు ప్రశంసించక తప్పదు.

ఈ ప్రయత్నమునకు నా చేతనైన సహాయం చేస్తాను. $1\frac{1}{2}$ సంవత్సరంనుండి రాజకీయ రంగములో తిరగడంలేదనే చెప్పాలి. అందువల్ల నా ఖర్చులు తగ్గాయి. అలా మిగిలిన యావత్తు మీ ఫండుకు ఇస్తున్నాను.

జపాను మన సరిహద్దులో పొంచి ఉన్నది. కరువు, జపాను—రెండూకలసి మనదేశాన్ని మింగాలని చూస్తున్నాయి. తప్పక మనప్రజలు త్వరలో తమ కర్తవ్యాన్ని గుర్తిందుతారు. మీ ప్రయత్నాలు నెరవేరుతాయి.

విప్లవాభివందనములతో,

కా. వెం. నారాయణరావు,

3—11—43.

బుధవారం ప్రజాశక్తి 17-11-43

లెబనాన్ కథాక్రమం

మధ్యధరాసముద్రానికి తూర్పు అంచునవుంది లెబనాన్. మొదటి ప్రపంచ సంగ్రామంలో టర్కీ సామ్రాజ్యం విచ్ఛిన్నమైనపుడు లెబనాన్, సిరియా వగైరా దేశాలు జాతిసమితి మాండేటుక్రింద, ఫ్రెంచి సామ్రాజ్యవాదుల పెత్తనంక్రింద, వుంచబడ్డాయి. అప్పటినుండి యీ దేశాల ప్రజలు నూతన బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడుతూ, తమ స్వాతంత్ర్యంకొరకు కృషిచేస్తున్నారు. లెబనాన్ విస్తీర్ణం 3800 చదరపుమైళ్ళు. జనసంఖ్య 7 లక్షలు వుంటుంది. వీరిలో అధికసంఖ్యాకులు క్రిస్టియన్లు. తరువాత ముస్లింలు హెచ్చుగావున్నారు.

మాండేటుపేరుతో సాగించబడుతున్న బానిసత్వాన్ని తొలగించుకోడానికి యీ ప్రజలు ఫ్రెంచిసామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు సాగించారు. ఫ్రాంసులో ఫాసిష్టువ్యతిరేక పీపుల్స్‌ఫ్రంటు ప్రభుత్వం ఏర్పడిన తరువాత, 1936 డిశెంబరులో, లెబనాన్—సిరియాలకు మూడుసంవత్సరాల అనంతరం స్వాతంత్ర్యం యివ్వబడుతుందని సంధి జరిగింది. ఆ గడువు పూర్తిగాకముందే ప్రస్తుత ప్రపంచ సంగ్రామం బ్రద్దలవడం, ఫ్రెంచిసామ్రాజ్యం విచ్ఛిన్నమవడం జరిగింది.

1941 జులైలో బ్రిటీషుసైన్యాలు లెబనాన్ — సిరియాలలో ప్రవేశించాయి. అప్పడు ఫ్రీఫ్రెంచి ప్రభుత్వానికి మధ్యప్రాచ్యంలో హైకమీషనర్‌గావున్న జనరల్ కాట్రూ మాండేటరీ పరిపాలనను రద్దుచేస్తూ, నాటినుంచి లెబనాన్ సిరియా వగైరా దేశాల సంపూర్ణస్వాతంత్ర్యాన్ని గుర్తించుతున్నామని ప్రకటించాడు. ఫ్రెంచి స్వాతంత్ర్యం కొరకు పోరాడే ప్రజలంతా యిందుకు సంతోషం వెల్లడించారు. 1941 నవంబరులో కాట్రూ లెబనాన్‌ను స్వతంత్ర ప్రభుత్వంగా గుర్తించి, తాత్కాలికప్రెసిడెంటును మంత్రులను నామినేటుచేశాడు. 1943 ఫిబ్రవరిలో కొత్త పార్లమెంటుకు ఎన్నికలు జరిగి, ప్రజాప్రతినిధులతో కూడిన మంత్రివర్గం ఏర్పడింది.

ఈ మంత్రివర్గం పార్లమెంటులో నూతన రాజ్యాంగచట్టాన్ని ప్రవేశపెట్టింది. 'ఫ్రీఫ్రెంచి' కమిటీ, మాండేటు సూత్రాలకు యిది వ్యతిరేకమని ఆక్షేపణ తెలిపింది. దీనికి లెక్కచేయకుండా లెబనాన్ పార్లమెంటు రాజ్యాంగచట్టాన్ని ఆమోదించింది. ఫ్రెంచి అధికారులు వెంటనే దేశమంతటా 'మార్షల్‌లా' ప్రకటించి మంత్రులను, అధ్యక్షుని, చట్టాన్ని బలపరచిన 48 శాసనసభ్యులను అరెస్టుచేశారు. చింతచచ్చినా పులుపు చావదట! అలాగే ఫ్రెంచి సామ్రాజ్యం నశించినా, ఫ్రెంచికమిటీలోని సామ్రాజ్యవాదుల దురాశలు పోలేదు. వెనుకటి వాగ్దానాలకు విరుద్ధంగా లెబనాన్ ప్రజల స్వాతంత్ర్యంపై దాడివెడలారు.

లెబనాన్ ప్రజలు తిరుగుబాటు చేశారనీ, ఫ్రెంచి సైన్యాలతో పోరాటం సాగుతూందనీ వార్తలు వస్తున్నాయి. సిరియా, యీజిప్టు వగైరా అరబ్ దేశాలన్నిటిలోనూ ఫ్రెంచి అధికారుల చర్యకు తీవ్రమైన అసమ్మతి బయలుదేరింది. ఈజిప్టు ప్రధాని నహస్‌పాషా యీ చర్యలకు నిరసన తెలిపాడు. ఈ తప్పును దిద్దుకోనిచో, ఫ్రాంసుతో యీజిప్టు సంబంధాలను గురించి పునరాలోచించవలసి వస్తుందని స్పష్టపరచాడు. లెబనాన్ బ్రిటీష్ రాయబారికూడా ఫ్రెంచి అధికారులకు అసమ్మతి తెలిపాడు. బ్రిటీష్ ప్రభుత్వం తాముయిదివరకు చేసిన వాగ్దానాలపై నిలబడుతామనీ, లెబనాన్ - సిరియాల స్వాతంత్ర్యాన్ని గుర్తించుతామనీ ప్రకటించింది.

కాటికి కాళ్లుచాచిన ముసలాడు యువకునివలె గంతులేయడం ఎలాఅసాధ్యమో, ఫ్రెంచి సామ్రాజ్య వాదుల గొంతెమ్మకోర్కెలు అలాగే నేరవేరవు. మిత్రరాజ్యాల ఆశయాలకు వ్యతిరేకమైన ఫ్రెంచి అధికారుల ఈ చర్యలు నెగ్గజాలవు. ప్రపంచమంతటా ఈదుశ్చర్యలయెడల ప్రకటించబడుతున్న నిరసనే యిందుకుసాక్ష్యం. మిత్రరాజ్యాల ప్రజలు, సోవియట్ ప్రభుత్వం, ఫ్రెంచి ప్రజాసామాన్యం, ఫ్రెంచి కమిటీలోని సామ్రాజ్యవాదులు వేసిన తప్పటడుగును సరిదిద్దడానికి కృషిచేస్తారు. లెబనాన్ స్వాతంత్ర్యాన్ని పునరుద్ధరించుతారు.

ఇందుకు లెబనాన్ ప్రజల ఐకమత్యం చక్కని అవకాశాన్ని కలిగించుతూంది. క్రిస్టియన్ నాయకులు, ముస్లింనాయకులు ఐక్యతతో తమ దేశ హక్కులకొరకు కృషిచేస్తున్నారు. లెబనాన్ అర్చిబిషప్ (క్రైస్తవుల మత గురువు) మఫ్టీ (ముస్లిమ్‌ల మత గురువు) ఫ్రెంచి అధికారుల చర్యలను నిరశించారు. అరెస్టు చేయబడిన లెబనాన్ మంత్రులను బలపరుచుతూ ప్రకటనలు చేసారు. ఇంతేగాదు, ఫ్రెంచి మిలిటరీని క్రైస్తవులు, ముస్లిమ్‌లు లెబనాన్ ప్రజలంతా ఎదిరించుతున్నారు. ముస్లిమ్‌లు మశీదులో ప్రార్థన చేస్తున్న సమయంలో బయట క్రిస్టియన్లు సైన్యాలు రాకుండా కాపలా కాశారనే వార్త ప్రజా ఐక్యత ఎంతగాఢంగావుందో తెలుపుతుంది.

ప్రపంచ ప్రజల సానుభూతి వుంది: దేశ ప్రజలలో ఐకమత్యంవుంది: ఇంక లెబనాన్ ప్రజల అభీష్టాలను అడ్డగల వారెవరు? ఫ్రెంచి సామ్రాజ్యవాదుల ఆట కడుతుంది: లెబనాన్ స్వాతంత్ర్యం సాధించబడుతుంది.

★ మనరాజకీయాలు

పంజాబు మంత్రివర్గం తిండి దొంగలకు దాసోహం చేస్తూంది!

కంభంపాటి సత్యనారాయణ

"అతి ప్రమాదకరమైన యీ పరిస్థితిని తొలగించాలంటే, భారతీయ నాయకులతో గూడిన జాతీయ ప్రభుత్వాన్ని నిర్మించి, ఆదేశంయొక్క స్వేచ్ఛాప్రతిపత్తిని గుర్తించాలి. ఇది తప్ప మరొక పరిష్కారమార్గం లేదు. ఏధర్మసూత్రాలకై బ్రిటిష్ ప్రజలు పోరాడుతున్నారో, వాటిని ఇండియావల్ల వర్తింపజేయాలి." అని 'రైనాల్డ్స్ న్యూస్' పత్రిక తన సంపాదకీయంలో భారతదేశ ప్రతిష్టంభనను గురించి వ్రాసింది.

సకాలంలో ఇండియా ప్రభుత్వం ఆహార సమస్యను పరిష్కరించుటకై ఎట్టిచర్య తీసుకోనందుకు 'స్పెక్టేటర్' పత్రిక తీవ్రంగా విమర్శించింది.

బ్రిటిష్‌కమ్యూనిస్టుపత్రిక వ్యాఖ్య

"డెయిలీ వర్కర్" పత్రిక సంపాదకీయ వ్యాసంలో యిలా వ్రాసింది: "30 సంవత్సరాలక్రితం భారతదేశపు రైతు పండించే పంటలో సుమారు నాల్గోవంతువరకు ఇప్పుడు క్షీణించినదని అమెరీ స్వయంగా ప్రకటించాడు. బ్రిటిష్ పరిపాలనయొక్క ఫలితాలను గురించి యింతకంటె స్పష్టమైన వ్యాఖ్యానం ఏమికావాలి?....జైళ్ళలో ఉన్న నాయకులు తమపాలసీనిమార్చుకునేపర్యంతం వారినివిడుదలచేయనని అమెరీ నిరాకరిస్తున్నాడు. కానిమరొకవైపు వారు తమలో తాము సంప్రదింపులుజరుపుకోడానికైనా స్వేచ్ఛనీయకుండా ఆటంకపరుస్తున్నాడు. ఈ పరిస్థితులలో, బాధ్యత అంతా మనమీదఉంది. ఇండియాతో మనకున్న పాతసంబంధాలను తెంచుకొని, కొత్తసంబంధాలు పెట్టుకొని, ఉభయులం కలిసి ముందుకుపోతూ, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి. అమెరీని రాజకీయంగా అనామకుణ్ణిచేయాలి. ఇదే నేడు మనఅందరి కర్తవ్యం."

ఇలాగే, "న్యూయార్క్ టైమ్సు", "నూయార్క్ పోస్టు", "న్యూరిపబ్లిక్"వంటి అమెరికన్ పత్రికలు బ్రిటిష్ ప్రభుత్వ పాలసీని తీవ్రంగా విమర్శిస్తూ వ్యాసాలు వ్రాస్తున్నాయి.

తిండిదొంగలకు భూతలస్వర్గం

ఈవిధంగా, బ్రిటన్ అమెరికా దేశాలలో భారతదేశ ప్రతిష్టంభనను అంతమొందించడానికి, ఆహారసమస్యను పరిష్కరించడానికి, విరివిగా ఆందోళన జరుగుతుంటే, యిటు మన దేశంలో యెట్టి దృశ్యం గోచరిస్తున్నదో చూదాం. నవంబరు 1 వ తేదీన పంజాబులో జిల్లా కలెక్టర్ల సమావేశం జరిగింది. దానికి అధ్యక్షుడు ఆహారశాఖ మంత్రి బలదేవసింగ్. పంజాబులో ఎక్కడా ధరల కంట్రోలుగాని, రేషనింగుగాని, ప్రవేశపెట్టడానికి వీల్లేదని యీమంత్రిపుంగవుడు తన జిల్లాఅధికారులకు హుకుం జారీచేసి పంపించాడు. అదేరోజున యూనియనిస్టుపార్టీ సమావేశం జరిగింది. ఈపార్టీ తరఫుననే పంజాబు మంత్రివర్గం యేర్పడింది. ఇక్కడకూడా రేషనింగును, ధరల కంట్రోలును, వ్యతిరేకిస్తూ తీర్మానాలు ప్యాసయ్యాయి. ఈ సమావేశానికి అధ్యక్షత వహించినది హయత్‌ఖాన్ తివానా. ఇతడు ముస్లింలీగ్‌సభ్యుడు, పంజాబు ప్రధాని, రాష్ట్ర ముస్లింలీగ్ అధ్యక్షుడైన మామ్‌దూత్ నవాబుకూడా పంజాబు మంత్రివర్గ పాలసీనే బలపరుస్తూ ప్రకటన చేశాడు. నవంబరు 4 వ తేదీన సమావేశమైన రాష్ట్ర ముస్లింలీగ్ వర్కింగుకమిటీ సహితం యిట్టి నిర్ణయాన్నే చేసింది. ఈవిధంగా, పంజాబు మంత్రివర్గం తిండిదొంగలైన జమీందార్లకు దాసోహం చేస్తూంది. నవంబరు 5 వ తేదీని సమావేశమైన పంజాబు శాసనసభలో, ముగ్గురు కమ్యూనిస్టులు - ఇద్దరు యితరులు, తప్ప మిగతా సభ్యులందరు యీ పాలసీకి తాళం వేశారు. ఈవిధంగా తమకు లభించిన విజయాన్ని పంజాబు మంత్రివర్గం పూర్తిగా వినియోగించుకొంటుంది. ధరల కంట్రోలు, రేషనింగు, పనికిరాదని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తూంది. ధరల కంట్రోలు రైతులకు హానికరం అంటూ ప్రచారం చేస్తున్నారు వీరు. బెంగాల్‌లో కరువు బాధవల్ల వేలకొద్దీ ప్రజలు చనిపోతూంటే, యిటు పంజాబురాష్ట్రం తిండిదొంగలకు, జమీందార్లకు, భూతలస్వర్గం అవుతోంది. అఖిల భారత ముస్లింలీగ్ ఆమోదించిన తీర్మానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ముస్లింలీగ్ నాయకులు నిర్ణయాలు చేసుకుంటున్నారు.

బెంగాల్‌దేశభక్తుల వక్రమార్గాలు

ఇక ప్రతివారం సుమారు 40 వేలమంది చొప్పున మరణించే బెంగాల్‌లో మంత్రివర్గం ఏమిచేస్తున్నదీ చూదాం. మొన్న సెప్టెంబరులో పునాసపైరు పండింది. నెలకు సుమారు $2\frac{1}{2}$ కోట్ల మణుగులు బెంగాల్ ప్రజలందరికీ కావలసియుండగా, కోతల్లో 5 కోట్లమణుగుల వరకు లభించాయి. కాని, ఇవన్నీ తిండి దొంగల రహస్యపుగిడ్డంగులకుచేర్చబడ్డాయి. ధరలు తగ్గడానికి బదులు, మణుగు రు. 40 మొదలు రు. 100 వరకు అమ్మింది. ధరల కంట్రోలు యీవిధంగా ఎందుకూ పనికిరాకుండా పోయింది. అధికారవర్గం యిలాంటి పరిస్థితుల్లో యెంత న్యాయబుద్ధితో ప్రవర్తిస్తుందో మనకు తెలుసు. ముస్లింలీగ్ మంత్రివర్గాన్ని చూద్దామా, అంటే యితరరాష్ట్రాల నుండి సప్లయిలకొరకు కేంద్రప్రభుత్వంవైపు చూస్తూ కూర్చుంది. బెంగాల్‌లో పండిన పంటను వ్యాపారస్తులు అందించకపోతారా, అనేదీమాతో వారిపై ఆధారపడి యుంది. ఎసెంబ్లీలో తమమెజారిటీపోకుండా కాపాడుకోడానికి, యూరపియన్ సభ్యుల ఓట్లతో అధికారం చేస్తూంది. ఇటు శ్యామ్‌ప్రసాద్-హక్ ముఠా యేంచేస్తున్నారు? తమపంటను ప్రభుత్వోద్యోగస్తులకు అమ్మవద్దని రైతులలో ప్రచారంచేస్తూ, తిండిదొంగల వ్యాపారానికి తోడ్పడుతున్నారు. కాంగ్రెసుపార్టీనాయకుడైన కిరణశంకరరాయ్‌సహితం ధరల కంట్రోలును వ్యతిరేకిస్తూ, స్వేచ్ఛావ్యాపారాన్ని సమర్థిస్తూ, ఉపన్యాసాలిస్తున్నాడు.

ముందు కర్తవ్యం

ఈవిధంగా, బెంగాల్‌లో లీగ్—కాంగ్రెసు—హిందూమహాసభ (మిగత 7 వ పేజీలో)

బెంగాల్ ప్రజల జీవన్మరణ సమస్య
కరువునివారణకు మిలిటరీ సహాయం

★

కరువు మహామారి బెంగాల్ ప్రజలను పీల్చుకు తింటూంది. ఆకలిమంటలచే మరణించే వారి సంఖ్య రోజురోజూ పెరుగుతూంది. వారానికి 40 వేలకు పైగా బెంగాల్ సోదరులను కరువు తన పొట్టబెట్టుకుంటూంది. సోవియట్ రంగంలో జరుగుతున్న బ్రహ్మాండమైన యుద్ధాలలోకంటేకూడా హెచ్చు మానవ జీవితాలను బెంగాల్ క్షామం బలిగొంటూంది. విమానాలు, బాంబులు, ఫిరంగులు — అన్నీ కలసి చేసే నష్టంకంటే భీకరమైన ఫలితాలను కలుగజేస్తూంది.

రోజురోజూ రోగాలు, అంటువ్యాధులు వ్యాపించుతున్నాయి. మరణాల సంఖ్య పెరుగుతూంది. ఆకలితో మాడుతూ, వ్యాధులచే పీడితులైన దీనులు తమ స్వగ్రామాలను వదలివేస్తున్నారు. పట్టణాలకు, నగరాలకు వెళ్ళి వీధులలో బిచ్చమెత్తుకుంటున్నారు. దారి పొడుగునా మరణించినవారి శవాలు నదులలోనూ, కాలువలలోనూ త్రోసివేయబడుతున్నాయి. ఇందువల్ల రాష్ట్రమంతటా కలరా వ్యాధి వ్యాపించి, పరిస్థితులను మరింత దుర్భరంచేయవచ్చును.

కరువు, కలరా, మురికినీరు, దుర్భరమైన పరిస్థితులను కలిగించుతున్నాయి. అందుచే బీద — భాగ్యవంతు డనే భేదం లేకుండా, బెంగాలు ప్రజానీకమంతటిని జీవన్మరణ సమస్య ఎదుర్కొంటూంది. కొలది నెలలలోనే జనాభాలో నాల్గోవంతు కృశించి, నశించిపోవచ్చు.

సమాజ జీవితమే భగ్నమయింది

బెంగాలులో నేడు కనబడేది సామాన్య కరువు కాదు. సమాజ జీవితమే భగ్నమయింది. గ్రామాలకు గ్రామాలు ఖాళీ అయిపోతున్నాయి. అనేకచోట్ల జాలరి వాళ్ళు, కళాసులు అదృశ్యమైపోయారు. బీదరైతు తన భూమిని వదలి కుటుంబంతో సహా లేచిపోతున్నాడు. అనేక రైతుకుటుంబాలు, వ్యవసాయకూలీ కుటుంబాలు ఛిద్రమైపోయాయి. తల్లులు పిల్లల్ని అమ్మివేస్తున్నారు. బాలికలు తిండికొరకు తమ శరీరాలనుఅమ్ముకొంటూ, రోగాలపాల్పడుతున్నారు. మాతృప్రేమ, కుటుంబ పవిత్రత, భార్యాభర్తలమధ్య ప్రేమ, ఇంటియందుండే ప్రీతి, గ్రామాభిమానం - వందలకొలది సంవత్సరాలనుండి ఏర్పడిన సంప్రదాయాలు మంటగలసి పోతున్నాయి. వేలు - లక్షలకొలది ప్రజలు, ఒక్క కబళం కోసం గోడుపెడుతున్నారు.

ఇదీ నేటి బెంగాల్‌స్థితి!

ఆశాకిరణం

బెంగాలును యీ దుర్భరపరిస్థితినుండి కాపాడటానికి ఒకే ఆశాకిరణం వుంది. రాబోయే శీతాకాలపు పంటలను తిండిదొంగల చేతుల్లోకి, దొంగ మార్కెట్టులలోకి పోకుండా ఆపడం; ధాన్యాన్ని కంట్రోలుచేసి ప్రజలకు అందజేయడం. ఈ కర్తవ్యం నెరవేర్చకపోతే బయటనుండి ప్రజలు ఎంత సానుభూతి చూపినా లాభంలేదు. ఎంత దిగుమతి చేసినా సముద్రంలోనీటిబొట్టుమాదిరే అయిపోతుంది. కంట్రోలుపెట్టి ప్రజలకు రేషన్ ప్రకారం తిండి అందజేయకపోతే, నేడు వేలసంఖ్యలో వున్న మరణాలు లక్షలలోకి పెరుగుతాయి.

ఇంత భీకరపరిస్థితులలోకూడ బెంగాలులో వున్న దేశభక్తుల పార్టీలు ఐకమత్యంతో పని చేయటంలేదు. వర్తకులలోను, వ్యాపారస్థుల్లోను హెచ్చు పలుకుబడి కలిగిన కాంగ్రెసు పార్టీ, హిందూ మహాసభ, ధాన్యం కంట్రోలుకొరకు కృషి చేయటంలేదు. కాంగ్రెస్-ముస్లింలీగ్‌లలో ఏదీకూడ ధాన్యాన్నిలైసెన్సు పొందిన కంట్రోలు ధరలకు అమ్మాలని రైతులకు విజ్ఞప్తి చేయడంలేదు. బెంగాల్ కిసాన్‌సభ, కమ్యూనిస్టుపార్టీ మాత్రమే ధరలను కంట్రోలు చేయ్యాలని, నిల్వవర్తకుల చేతుల్లోకి ధాన్యాన్ని పోనీకుండా ప్రభుత్వానికే అమ్మాలనీ, రైతులనుకోరుతున్నాయి. లేనిచో ఇదివరకు లాగానే పంట ప్రజలకు చేరకుండా నిల్వ వర్తకులచేతుల్లోకి పోతుందనీ, కరువు మరింత విషమించుతుందనీ హెచ్చరించాయి.

కాని, శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీ ముఠా ధరల కంట్రోలును వ్యతిరేకించుతోంది. లీగ్‌మంత్రివర్గాన్ని కూలదోయడానికి ప్రయత్నించుతూ, లక్షలకొలదీ బెంగాల్ ప్రజల ప్రాణాధారమైన ధాన్యం కంట్రోలును వ్యతిరేకించుతోంది.

లీగ్ మంత్రివర్గం యీ విషమ పరిస్థితిని యెదుర్కోడానికి అక్టోబరు 27 వ తేదీని ఒక ప్రకటన చేసింది. 90 వేల గ్రామాలలో ఆహారకమిటీలను ఏర్పరచాలని నిర్ణయించినట్లు తెలియజేసింది. రానున్న పంటలను దొంగమార్కెటులోకి పోకుండా చేయడానికి, ప్రజలకు అందునట్లు చేయడానికి, ఆహార కమిటీలు సహాయపడాలని కోరింది. వీటిలో రైతులయొక్క ప్రతినిధులు, వ్యవసాయ కూలీల ప్రతనిధులు, వర్తకుల ప్రతినిధులు, ఉద్యోగస్థులు, సభ్యులుగా వుండాలనీ, ప్రజా గౌరవాన్ని పొందేవిగా వుండాలనీ నిర్ణయించింది. ఈ కమిటీలకు ప్రజాసంస్థలు సహకారం చేస్తే, ధాన్యాన్ని కంట్రోలు చేసి, దొంగమార్కెట్టును అరికట్టి, బెంగాల్ ప్రజలను రక్షించడానికి చక్కని అవకాశముంది.

బెంగాల్ కిసాన్‌సభ యిందుకై శ్రద్ధతో కృషిచేస్తూంది. రాబోయే అమన్(శీతాకాలపు) పంటను ప్రభుత్వఏజంట్లకే అమ్మునట్లు రైతులను, జమీందార్లను ప్రోత్సహించుతోంది. అఖిలభారత కిసాన్‌సభ అధ్యక్షుడు బంకిమ్ ముఖర్జీ మాట్లాడినమీదట మైమన్‌సింగ్‌మహారాజా తన పంట నంతను ప్రజలకే అందజేయుటకు అంగీకరించాడు. అధిక పంటలు పండించడానికి 1000 ఎకరాల బంజరు భూమిని రైతుసంఘానికి యిచ్చాడు. తక్కిన జమీందార్లందరూ యీవిధంగా చేయడానికి కృషిచేస్తానని వాగ్దానం చేశాడు. నేడు పాత తగవులు కెలకడానికి, పార్టీకక్షలు సాధించడానికి సమయం కాదని దేశభక్తులంతాఅంగీకరించవలసి వుంటుందనడానికి ఇది చక్కని ఉదాహరణ.

కరువు నివారణకు మిలిటరీ సహాయం

ఇండియా సైన్యాధ్యక్షుడు జనరల్ ఆకెన్‌లెక్ కరువు నివారణకు సైన్యాలు చేస్తున్న కృషిని గురించి నవంబరు 7 వ తేదీన పత్రికా ప్రతినిధుల యెదుట వివరించాడు. అపుడే బెంగాల్‌లోవున్న కొన్ని వేలమంది సైనికులు క్షామనివారణ కార్యాలలో పాల్గొన్నారని తెలిపాడు. ఇంకా సైన్యాలు యీ పనిలో పాల్గొనడానికి దూర ప్రదేశాలనుండి కూడా రప్పించబడుతున్నా యన్నాడు. యింకా ముందుగానే యీ పనిని అప్పగించితే, సైన్యం సంతోషంతో స్వీకరించేదన్నాడు. సైన్యాన్ని బెంగాల్ ప్రభుత్వానికి సహాయం చేయాలని కోరకముందే తమంతట తామే సైన్యం నెరవేర్చిన కార్యాలను వివరించాడు.

ప్రజలకొరకు సైనికుల త్యాగం

సైన్యం 60 వేల మంది బెంగాల్ ప్రజలకు - అనగా తమకు కార్మికులుగా పనిచేసే, పురుషులు, స్త్రీలు, పిల్లలకు - పైగాతిండి పెట్టి పోషించుతోంది. రవాణా సౌకర్యాలను వృద్ధిచేయడానికి సహాయపడింది. బ్రిటిషు సైనికులకుయిచ్చే బియ్యంరేషనురద్దుజేసి, బియ్యంఖర్చు తగ్గించుకొంది. భారత సైన్యాలకు యిచ్చే బియ్యంలో మూడింట రెండుపాళ్లు తగ్గించి, దాని స్థానే గోధుమపిండి యిస్తున్నారు. భారత సైనికులకు అదివరకు రొట్టె అలవాటు లేకపోయినాసరే, రొట్టెతోనే సంతృప్తిపడి మిగతా బియ్యాన్ని తినికోవడం తమంతతామే మానివేశారు. ఈవిధంగా బెంగాల్ ప్రజలకు హెచ్చుబియ్యం అందజేయడానికిగాను సైనికులు త్యాగం చేస్తున్నారు. స్థానికంగా కూరగాయలు, పాలు, కోళ్ళను కొనడం చాలవరకు తగ్గించివేశారు. ఇంతేగాక, సైన్యాలు తమ క్యాంపులకు సమీపంలో నివసించుతున్న ప్రజలకోసం తమ భత్యాలలోనుంచి మిగిల్చి, ఉచిత భోజనశాలలు నడుపుతున్నారు. కరువు నిధులకు విరివిగా చందాలుకూడ యిస్తున్నారు. ఈ విధంగా సైన్యాలు బెంగాల్ ప్రజల బాధలను తమవిగానే ఎంచుతూ సాధ్యమైనంత సాయం చేస్తున్నాయి.

కొత్త ఏర్పాటులు

ఆహారపదార్థాల రవాణాను నిర్వహించడంలోకూడా బెంగాల్ ప్రభుత్వానికి సాయం చేయడానికి మేజర్ జనరల్ వేకిలీ నియమింపబడ్డాడు. ఇతడు తూర్పు యిండియా సైన్యాధ్యక్షుడైన జనరల్ మేయిన్‌తో సంప్రదించుతూ పనిచేస్తుంటాడు.

అపుడే ఆహారపదార్థాలను 20 కరువు ప్రాంతాలకు మిలిటరీ లారీలద్వారా రవాణా చేయడం ప్రారంభమయింది. కలకత్తానుండి 6 వ తేదీన 2 వేల టన్నులను పంపామనీ, యింకముందు 3160 టన్నులను పంపుతామనీ సర్ ఆకెన్‌లెక్ తెలియజేశాడు. ప్రతిచోట సివిల్ ఉద్యోగులతోపాటు ఒక మిలిటరీ ఉద్యోగి వుండి, ఆహారపదార్థాల రవాణాకు బాధ్యత వహించుతాడు. సైన్యం ఆహార సరుకులను ట్రక్కులలోకి - ఎక్కించడం, దోవలో కాపలాకాయడం, దించడం అవసరమైనచోట నిల్వఉండానికి తగిన ఏర్పాట్లుచేయడం, చేస్తూంది. సరుకును అవసరమైన ప్రదేశాలకు చేర్చిన తరువాత ప్రజలకు పంచడం అన్నిటికంటే కష్టమైన పని అని ఆకెన్‌లెక్ తెలిపాడు. ఇందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నాడు.

ఇంతేగాక కొన్ని మెడికల్ దళాలను కరువు పీడితుల ఆరోగ్యాన్ని తనిఖీ చేయడానికి నియమించారు. కొన్ని మిలిటరీ వైద్యశాలలను, వైద్యసహాయ శకటాలనుకూడ యిందుకొరకు వినియోగించ బడుతున్నాయని ఆకెన్‌లెక్ తెలియజేసాడు.

ఆహార పదార్థాలను మోసుకుపోతున్న మిలిటరీ లారీలపై బెంగాలీ—ఇంగ్లీషుభాషలలో "ప్రజలకొరకు ఆహారం" అని వ్రాయబడిన బోర్డులు కడుతున్నారు. ఇది ప్రజలలో విశ్వాసాన్ని కలుగజేస్తుందనీ, చక్కనిపద్ధతి అనీ, అతడు తెలియజేశాడు. ఈ కృషిని కొనసాగించి ప్రజలకు ఆత్మవిశ్వాసం కలుగజేయడానికి కనీసం 3 నెలలు పడుతుందని ఆకెన్‌లెక్ స్పష్టపరచాడు.

ప్రజల ఇబ్బందులలో సైన్యంపాల్గొంటూ, సైన్యానికి — ప్రజలకు మధ్య సన్నిహితసంబంధం ఏర్పరచడానికి ప్రయత్నాలు యిప్పటికయినా ప్రారంభించినందుకు సంతోషం. ఇండియాలో బ్రిటిష్‌ప్రభుత్వచరిత్రలో సైన్యం పెద్దపెట్టున ప్రజలకు సాయం చేయడం, కరువు నివారణ పనులలో పాల్గొనడం యిదే మొదటిసారి. జపాన్ దురాక్రమణదారుల నుండి దేశాన్ని రక్షించడంలో ప్రజల ఆకలి మంటలను చల్లార్చడం కూడ ఒక భాగమని నేటికిగుర్తించబడింది. దేశరక్షణకు సైన్యాలు ఎంత అవసరమో, ప్రజల యిబ్బందులను తీర్చడం కూడ అంత అవసరమని ప్రభుత్వం గుర్తించక తప్పదు. దీనితోపాటు ప్రజల విశ్వాసాన్ని చూరగొంటున్న కాంగ్రెసునాయకులను జైళ్ళనుండి ప్రభుత్వం విడుదల చేయాలి. కాంగ్రెసు—లీగ్ నాయకులు మొదలగు ప్రజా ప్రతినిధులతో కూడిన జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పరచాలి. అప్పుడే క్షామాన్ని యెదుర్కోడం, యుద్ధకృషిని ప్రజాసహాకారంతో వృద్ధిచేయడం సులభసాధ్యమవుతుంది. ప్రజాపార్టీలు కరువు నివారణకు కృషిచేస్తూ, జాతీయైక్యతను నిర్మించాలి. అపుడే జాతీయ ప్రభుత్వాన్ని గుంజుకోగల్గుతాము.

పార్టీ ఫండుకు
రు. 1800—0—0 విరాళం

కాంగ్రెస్ ఎం. యల్. ఏ. అయిన శ్రీ కాట్రగడ్డ నారాయణరావుగారు రు. 1800/- పార్టీఫండుకు విరాళంగా పంపుతూ క్రింది లేఖను వ్రాశారు. వారికి మా అభివందనాలు అందజేస్తూ లేఖను క్రింద ప్రకటించుతున్నాం.

—ఆంధ్రరాష్ట్ర పార్టీకమిటీ కార్యదర్శి.

★

కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రకమిటీ సభ్యులకు

కామ్రేడ్స్,

1930 సంవత్సరంనుండి మీ పార్టీ సభ్యులయిన చంద్రం, సుందరయ్య, కంభంపాటి సత్యనారాయణగార్లతో రాజకీయరంగంలో పరిచయము కుదిరింది. అనేక సందర్భములలో పార్టీ దృక్పథము, దానియొక్క ఫలితములను జాగ్రత్తగా పరిశీలించుచున్నాను. అనేక ప్రధాన విషయాలలో కాంగ్రెసు 'ఆఫీషియల్' పాలసీతో భేదించినా మీరు కాంగ్రెసును బలహీనపరచుటకు అంగీకరించకపోగా, కాంగ్రెసును విచ్ఛిన్నము చేయాలని బోసు, వారి అనుయాయులు చేసిన ప్రయత్నములను బట్టబయలుచేసి, కాంగ్రెసుకు మహోపకారం చేశారు.

ఈనాడుకూడ అలాంటి ప్రయత్నాన్నే జాతీయైక్యతావారంలో దేశమంతటా చేస్తున్నందుకు నా కృతజ్ఞత. కాదు—కాంగ్రెసువాదులందరు ప్రశంసించక తప్పదు.

ఈ ప్రయత్నమునకు నా చేతనైన సహాయం చేస్తాను. $1\frac{1}{2}$ సంవత్సరంనుండి రాజకీయ రంగములో తిరగడంలేదనే చెప్పాలి. అందువల్ల నా ఖర్చులు తగ్గాయి. అలా మిగిలిన యావత్తు మీ ఫండుకు ఇస్తున్నాను.

జపాను మన సరిహద్దులో పొంచి ఉన్నది. కరువు, జపాను—రెండూకలసి మనదేశాన్ని మింగాలని చూస్తున్నాయి. తప్పక మనప్రజలు త్వరలో తమ కర్తవ్యాన్ని గుర్తిందుతారు. మీ ప్రయత్నాలు నెరవేరుతాయి.

విప్లవాభివందనములతో,

కా. వెం. నారాయణరావు.

3—11—43.

కృష్ణాజిల్లాలో 40 వేల యకరాలకు అదనపు నీటి సరఫరా

బందరు, ఏలూరు, రైవస్ కాలవలు మూడింటికిందా 5 లక్షల 80 వేల యకరాల పల్లంభూమివుంది. నీటిపారుదలకు సంబంధించిన కొన్ని ప్రధాన లోపాలవల్ల మాగాణి కంతకూ నీరు సరిగా సప్లయి కావడంలేదు. అంతేగాకుండా సాగుకు లాయకైన 25 వేల యకరాల భూమి, డెల్టా అంతటా అక్కడక్కడ మెరకగావుండి పోయింది. సరియైన నీటిపారుదల వసతులు కల్పించితే యీ 25 వేల యకరముల భూమి సాగుకావడమేగాకుండా, ఏలూరు కాలువ ఎడమవైపున య. 15,000 లు వరకూ సాగుచేయవచ్చును. ఈమొత్తం సాగుబడి కంతకూ సరిగా నీరు సప్లయి కావాలంటే, ఇప్పుడు పారుబడి అవుతున్న 7700 క్యూసెక్కు నీరుకాకుండా యింకో 1500 క్యూసెక్కు నీరు అదనంగా కావలసి ఉంటుంది. ఈ నీరును బందరు, ఏలూరు, రైవస్, ఈస్టుబ్యాంకు కెనాల్సుకు తీసుకు రాగలిగితేనే కొత్తసాగు చేయించడానికిగాని. వున్న డెల్టాకు(ప్రికేరియస్ వెట్‌తో సహా) సరిగా నీరు సప్లయి చేయడానికిగాని సాధ్యమవుతుంది. అందుచేత, ది 1-11-43 తేదీన సమావేశమైన కృష్ణా ఈస్టరన్ డెల్టా ఇరిగేషన్ అడ్వైజరీబోర్డు సమావేశంలో ఈ క్రింది తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి :

1. బందరు, రైవస్, ఏలూరు కాలవల మొగలలో 4 మైళ్ళ వరకు వున్న సిల్టు (వండ్రు) తీసివేయాలి. రైవస్ కాలువ కట్టలకు అవసరమైనచోట్ల రాయికట్టాలి.

2. ఏలూరు కాలువకు వెనికేపాడువద్దనున్న అక్విడెక్టును బ్రద్దలుగొట్టి పెద్దదిగా కట్టాలి. (పైరెండు చర్యలవల్లా 500 క్యూసెక్కు నీరు అదనంగా వస్తుంది.)

3. డెల్టాలో మిగిలివున్న మెరకభూముల నన్నింటినీ ఆయకట్టులో చేర్చుకోవాలి.

4. ఏలూరు కాలువకు ఎడమవైపు భూములకు కూడా నీరు యివ్వాలి.

5. కృష్ణా ఆనకట్టకు ఎగువను రెండు మైళ్ళ దూరంలో నదినుండి ఒక కాలువ తవ్వి, దానిగుండా 1000 క్యూసెక్కు నీరు రప్పించి, దానిని ఏలూరు, రైవస్ కాలువలలో కలపాలనీ తీర్మానాలు చేయబడ్డాయి.

ఈతీర్మానాల ననుసరించి పనులు వెంటనే ప్రారంభిస్తామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారు చెప్పారు అందువల్ల కృష్ణా డెల్టాలో ఈ దిగువ సత్ఫలితాలు కలిగేఅవకాశమేర్పడింది.

1. ఇంతవరకూ డెల్టాలో కలుగుతూన్న నీటి ఎద్దడి తొలగిపోతుంది.

2. ప్రికేరియస్ వెట్‌గావున్న య 7,500 లు ఆయకట్టులో చేర్చుకుంటారు.

3. ఏలూరు కాలువ ఎడమ ప్రక్కన య 5,000 లకు నీరు యివ్వడానికి వీలుపడుతుంది.

4. ఏలూరు కాలువ దిగువను దెందులూరు దగ్గర య 8,000 లను ఆయకట్టులో చేర్చుకో వచ్చును.

5. మల్లవోలువద్ద య 1500 లు; కరఅగ్రహారంవద్ద య 1100 లు; పెదపట్నంవద్ద య 2,000 లు; పెదతుమ్మిడివద్ద య 1000 లు; వైవాకవద్ద య 1500 లు; చిగురు కోటవద్ద య 1000 లు; అయ్యగారి రుద్రవరంవద్ద య 600 లు; అలపాడు, సోమేశ్వరములవద్ద య 800 లు; నందమూరు దిగువను రామరాజుపాలెం కాలవ క్రింద య 800 లు; మొత్తం య 10,300 లు; ఆయకట్టులో చేర్చుకుంటారు.

6. డెల్టాలో ఎక్కడైనా చిన్న చిన్న మెరకభూములు దిగబడివుంటే వాటికన్నింటికీ నీరు యిస్తారు.

అధిక అహారోత్పత్తి స్కీము ననుసరించి యీ పనులన్నీ తొందరగా పూర్తిచేయడానికి పి. డబ్ల్యు. డి. వారు శ్రద్ధచూపుతున్నారు. కాబట్టి రైతులూ, రైతు సేవకులూ పైన చెప్పబడిన భూములను ఆయకట్టులో చేర్పించుకోవడానికి కృషిచేయాలి. ఇటువంటి అవకాశాలను వుపయోగించు కుంటూ అధిక పంటలను పండించడానికి తీవ్రకృషి చేయాలి. అధిక పంటలను పండించడంద్వారానే రైతులు తమకోర్కెలను సాధించుకోవడానికి చక్కటి అవకాశమున్నదని తెలుసుకోవాలి.

—ముక్కామల నాగభూషణం,
ఇరిగేషన్ అడ్వైజరీబోర్డు మెంబరు.
కృష్ణా ఈష్టరన్ డెల్టా.

కరువు నివారణకు కలిసి పని చేయండి దేశభక్తుని విజ్ఞప్తి

చిత్తూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కామ్రేడ్ డి. సీతారామయ్య యిలా రాస్తున్నారు :

ఇటీవల విడుదలకాబడిన చిత్తూరుజిల్లా కాంగ్రెసుకమిటీ ప్రధానకార్యదర్శి యైన శ్రీయుత కె. వరదాచారి (యం. ఎల్. ఏ.) గారిని జిల్లాలోని కరువు సమస్యపై సంప్రదించగా, జిల్లాలోని దేశభక్తులందరూ- కాంగ్రెసు కమ్యూనిస్టు తదితర వర్కర్లు- ఐక్యంగా పనిచేయాలనీ, హెచ్చుగా పండించుటకై జిల్లాఅంతటా ప్రచారం గావించాలనీ దేశభక్తులందరికి వారొక సందేశమిచ్చారు.

విధ్వంసక చర్యలకు, కాంగ్రెసుకు యెట్టిసంబంధం లేదని, కాంగ్రెసు దేశములో కెల్లా గొప్ప ఫాసిస్టు వ్యతిరేకసంస్థ అని, దానిని బలహీనపర్చుటకు ప్రభుత్వం చేయు కార్యాలు ఫాసిస్టువ్యతిరేక శక్తులను బలహీనపర్చునని నిరూపించారు. భారతీయులు యీ ఫాసిస్టువ్యతిరేక యుద్ధములో చేరితే, తమ సామ్రాజ్య పెత్తనము మాయమౌనని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు యీ యుద్ధంనుండి ప్రజలను దూరం చేస్తున్నారని తెల్పారు.

దేశరక్షణలో పాల్గొంటున్నందుకు గర్వపడుతున్నాను

యుద్ధరంగానికి పోవ సిద్ధంగా ఉన్న ఒక ఆంధ్ర సైనికుడు తన మిత్రునికి వ్రాసిన జాబులోని ముఖ్యభాగాలు :

"దురాక్రమణదారు లగు జపానువారితో పోరాడవలసిన రోజులు దగ్గరపడుతున్నందుకు సంతోషం పట్టజాలకున్నాను. మాతృదేశ రక్షణ దీక్షముందు యిక్కడ మాకున్న ఇబ్బందులన్నీ గడ్డిపోచలయిపోతున్నాయి....

పిరికితనానికి తలయొగ్గి జపాను పిశాచాల దుర్మార్గానికి గురికావడంకంటే, మన సోదరీమణుల మానరక్షణకోసం, మన బిడ్డల భవిష్యత్తుకోసం ప్రాణాలనొడ్డి పోరాడడం సమంజసం. నా దేశరక్షణలో నేనూ పాల్గొంటున్నందుకు గర్వపడుతున్నాను.

నేడో రేపో జపాను సైనికులు ఇండియా పైకి దూకడానికి సిద్ధంగాఉన్నారు. ఈపరిస్థితుల్లో సరిహద్దులోవున్న బెంగాల్‌లోని విషమదోస్థితి మా కెంతో ఆంళన కలిగిస్తూంది. బ్రిటిష్ ప్రభుత్వం దేశీయుల విశ్వాసానికి, సదభిప్రాయానికి అంతకంతకు దూరమవుతూంది. దేశరక్షణ దీక్షను ఈప్రభుత్వం ఎవ్వరిలోనూ రేకెత్తించలేకుంటూంది. మనప్రాంతంనుంచి వచ్చే సైనికులలో దేశాభిమానం రేకెత్తించండి—దేశరక్షణ బాధ్యతను వారిచేత గుర్తింపజేయండి. దేశరక్షణకై నడుముకట్టిన వీరులు యిప్పు డెందరో వున్నారు. ముందుముందు ఇంకా వేలకొలదిగా రాగలరని విశ్వసిస్తున్నారు.

మహాపరాక్రమవంతులును, అభిమానధనులును అగు మన పూర్వుల వీరరక్తం మన రక్తనాళాల్లో ప్రవహిస్తున్నంత కాలం మన దేశం జపాను వశం కానేరదు!"

తన సోదర ప్రజల శ్రేయస్సుకోసం కత్తి బట్టిన యీ భారత యోధునికోర్కెలు మన పవిత్ర కర్తవ్యాలు. ప్రజలందరి విశ్వాసాన్ని చూరగొనే జాతీయప్రభుత్వాన్ని సాధించగల జాతీయైక్యతను నిర్మించాలి. తద్వారా లక్షలకొలది ఫాసిస్టు వ్యతిరేక యోధులను దేశరక్షణ శ్రేణుల్లో నిలపాలి.

* * *

సైనికునికి సన్మానం

పచ్చలతాడిపర్రు గ్రామస్థుడైన ఒక సైనికుడు సెలవుమీద యింటికి వచ్చాడు. గ్రామస్థులు అతనిని సన్మానిస్తూ తేనీటివిందు చేశారు. దేశరక్షణ జయప్రదంగా సాగాలంటే, చిత్తశుద్ధితో సైనికులు తమ ప్రజల పట్ల తమ బాధ్యతలను నిర్వర్తించాలంటే, ప్రజలకు — సైనికులకు మధ్య సన్నిహిత సంబంధంఉండాలని పలువురుఉపన్యసించారు.

"ప్రజలు మాకు అండగా ఉంటే జపాను ఫాసిస్టు రాక్షసుల్ని ఉత్సాహంతో హతమార్చ గలమ"ని సైనికుడు ఉపన్యసించాడు.

స్టాండర్డ్ బట్ట దొంగతనం

★

గతనెల 23 వ తేదీన కాటూరు కోఆపరేటివ్ స్టోర్సుఅధ్యక్షుడు బెజవాడనుంచి కాటూరుకు దొంగతనంగా స్టాండర్డు బట్టను దిగుమతి చేస్తుంగా కాటూరుకు 3 మైళ్ళ దూరానవున్న మానికొండలో ప్రజారక్షణదళంవారు పట్టుకొని పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటుకు తెలిపారు. ఆయన వచ్చి విచారణచేసి స్టాండర్డు బట్టను తీసుకుపోయారు.

30 వ తేదీన గన్నవరం సబిన్‌స్పెక్టరు వచ్చి దొంగతనం విషయమై, గ్రామస్థులను స్టోర్సు అధ్యక్షుని, వగైరాలను బహిరంగ విచారణసల్పి, స్టేటుమెంట్సు తీసుకున్నారు.

గత నెలలో ఈ స్టోర్సు అధ్యక్షుడు (వెల్లంకి వెంకటకుటుంబయ్య) కాటూరు స్టోర్సునుంచి 7 పంచదార బస్తాలను బెజవాడ దొంగమార్కెట్టుకు చేరవేస్తుంగాపట్టుపడ్డాడు. ఆ సందర్భంలో 20 వ తేదీని అతడిని అరెస్టు చేశారు. బయటికి వచ్చాడో లేదో బట్టల దొంగతనానికి తలబడ్డాడు.

ఆత్మకూరు తాలూకాలో వరదల నష్టం

గతమాసం 15, 16 తేదీలలో విపరీతంగా కురిసిన వర్షాలవల్ల ఆత్మకూరు తాలూకాలో (నెల్లూరుజిల్లా) 20 చెరువులకు పైగా తెగి, అనేకవందల యకరాలలో వరి, సజ్జ, రాగి మొదలయిన పైర్లు పూర్తిగా చెడిపోయాయి. ఈసమస్యను గురించి చర్చించడానికి ఈనెల 1 వ తేదీని ఆత్మకూరు తాలూకా రైతుసంఘసభ్యులు సమావేశమై యీక్రింది తీర్మానాలు గావించారు :

1. తెగిపోయిన చెరువు కట్టలను స్వంత ఖర్చులతో బిగించి, పైర్లను తాత్కాలికంగా రక్షించినరైతులకుప్రభుత్వముజరాయివ్వాలి.

2. నదీప్రవాహంవల్ల నష్టపడిన పైర్లకు పూర్తి రెమిషన్ యివ్వాలి.

3. ప్రభుత్వం తెగిన కట్టలు, వరవలు, గట్టిగా బాగుచేయించి, తిరిగి యిలాంటిప్రమాదాలు రాకుండా జాగ్రత్తపడాలి.

4. వర్షంవల్ల సాగుకు పనికిరాకుండా చెడిపోయిన భూములను రైతులు తిరిగి సాగుచేయుటకు ప్రభుత్వం ఉచిత ధన సహాయం చేయాలి. వ్యవసాయ ఖర్చులకై కో-ఆపరేటివ్ ల్యాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకుద్వారా అప్పులిప్పించాలి.

5. కూలిపోయిన ఇండ్లకు ధనసహాయం చేయాలి.

6. పైర్లు చెడిపోయిన భూములలో తిరిగి సాగుచేయుటకు ప్రభుత్వోద్యోగులు కాలయాపన లేకుండా అనుమతి నీయాలి.

7. యుద్ధ బాండులను అమ్ముటలో తాలూకా తహసీల్దారు, వీరరాఘవులునాయుడు గారు, రైతులపై నిరంకుశ పద్ధతు లవలంబిస్తూండడంవల్ల ప్రభుత్వం విచారణచేసి, ఆయనపై తగిన చర్య తీసుకోవాలి.

తహసీల్దారు వింత ప్రవర్తన

అక్టోబరు 15, 16 తేదీలలో విపరీతంగా కురిసిన వర్షంవల్ల (మిగత 5 వ పేజీలో)

బాలసంఘం పాటలు కావాలి

★

బాలసంఘాల పాటల పుస్తకాలన్నీ అమ్ముడుపోయినాయి. తిరిగి ముద్రించబోతున్నాం. ఇందులో మరికొన్ని పాటలు చేర్చాలని మా సంకల్పం. రచయిత లందరూ చక్కని సులభశైలిలో బాలబాలికల కర్థమయేలా పాటలు, పదాలు, కీర్తనలు పంపాలని కోరుతున్నాం. విషయం: మంచి ప్రవర్తన—ఆటపాటలు—బాలవీరుల శౌర్యగాథలు. దేశభక్తి—ఫాసిస్టు ప్రతికూలత—అను విషయాలపై ఉండాలి. పాటలన్నీ 1 వ తేదీకి మాకు చేరాలి.

ఇట్లు
సంపాదకుడు
"ప్రజాశక్తి"

విశాఖ జిల్లా రైతునాయకుని పరివర్తనం

హరికృష్ణ చౌదరి ఉత్తర విశాఖపట్నం జిల్లారైతునాయకులలో ఒకరు. 5-10-43వ తేదీని వీరిని కామ్రేడ్ జె. వి. కె. వల్లభరావు (విశాఖపట్నం పార్టీకమిటీ కార్యదర్శి) విశాఖపట్నం సెంట్రల్ జైలులో సందర్శించినప్పుడు, వారీ క్రింది విధంగా తన రాజకీయ అభిప్రాయాలను తెలియజేశారు :—

"కమ్యూనిస్టుపార్టీ పంథాను నేను సరిగా అర్థంచేసుకోనందున, మొదట్లో చాలా తప్పు మార్గాన్ని అవలంబించాను. కాని, అపాలసీ ఒక్కటే మన దేశ స్వాతంత్ర్యానికి దారితీసేదను విషయం తరువాత తెలుసుకున్నాను. దేశంలో కరువు బాధను, జపాను దాడియొక్క ప్రమాదాన్ని, ఎదుర్కోడానికి జాతీయ ప్రభుత్వం అవసరం. అందుకై దేశభక్తులు సంపూర్ణమైన జాతీయైక్యతను సాధించవలసియుంది. నా సోదర దేశభక్తులందరికీ, ముఖ్యంగా రైతు సోదరులకు, నా విజ్ఞప్తి యేమంటే, పంచమాంగదళాన్ని బలపరచే విధ్వంసక కార్యక్రమం స్వాతంత్ర్యానికి మార్గంకాదు. రైతులంతా రైతు సంఘాలలో సభ్యులుగాచేరి అఖిలభారత రైతు సంఘ కార్యక్రమాన్ని అనుసరించండి. బంకింముఖర్జీ, సహజానంద్‌ల నాయకత్వాన రైతు సంఘాలుజపాను ఫాసిస్టులకు పక్కలో బల్లాలు కాగలవని నా విశ్వాసం."

హరికృష్ణ చౌదరిగారు రంగాముఠా రైతు సంఘాలలో ప్రముఖ నాయకుడుగా ఉండేవారు. ఆగస్టు సంఘటనల సందర్భంలో విధ్వంసక చర్యలే భారత స్వాతంత్ర్య సంపాదనకు మార్గం అని గట్టిగా విశ్వసించారు. ఆసందర్భంలోనే ఈయన అరెస్టుచేయబడ్డారు. గత సంవత్సరం కమ్యూనిస్టుపార్టీ యాజమాన్యాన జరిగిన జాతీయైక్యతావారంలోను, గాంధీజీ జైల్లోనుంచి వ్రాసిన జాబులద్వారాను, పార్టీ పాలసీయే సరియైనదని గ్రహించారు. జాతీయైక్యతకు ముస్లిం జాతుల స్వయంనిర్ణయహక్కు పునాది అనే విషయాన్ని అంగీకరిస్తున్నారు.

"నా వేడిరక్తం మీ గుండెకాయలోకూడ ప్రవహించుగాక!"

నార్వే రాయబారి వీర రెడ్ ఆర్మీకి పంపిన కానుక

"రాల్ఫ్ అన్‌వోర్డ్" అనునతడు సోవియట్ యూనియన్‌లో నార్వేదేశపు రాయబారి. అతడు తన శరీరంలోని అరపైంటు రక్తాన్ని (అనగా సుమారు పావుసేరు), తీసి ఒక రెడ్‌ఆర్మీ సైనికునికి పంపించాడు. ఈ సందర్భంలో 'అన్‌వోర్డ్' యీక్రింది ప్రకటన గావించాడు :

"ఈఅవకాశం లభించినందుకు నాహృదయం ఎంతో ఆనందంతోను, గౌరవంతోను, నిండిపోయింది. రష్యన్ సైనికులు ధైర్యసాహసాలతో మన అందరికొరకు తమ రక్తాన్ని ధారపోస్తూన్నందుకు మా నార్వే ప్రజలు కృతజ్ఞులు. ఆకృతజ్ఞతకు చిహ్నంగా నేనీ చిన్ని కానుకను పంపుతున్నాను. ఇంతకంటె ఎక్కువ యిచ్చుటకు నేను అశక్తుణ్ణి. ఏసైనికునికొరకు నేనీరక్తాన్ని తీసి ఇచ్చానో, అతని కొక జాబు వ్రాశాను. అది నా మనోభావాలను సరిగా చిత్రించుతుంది. అనేకవేల సంవత్సరాలుగా నార్వే ప్రజలు తమ పొరుగు దేశమయిన రష్యాతో మిత్రభావం కలిగియున్నారు. అట్టి నార్వే ప్రజల తరఫున నేనిచ్చే యీ రక్తం కేవలం కృతజ్ఞతా చిహ్నంగానే ఉండదనీ, ప్రతిసారి యీవిధంగా రెడ్‌ఆర్మీకి రక్తం యివ్వగల శక్తి నాకు త్వరలో వస్తుందనీ, ఆశించుతున్నాను."

* * *

రెడ్‌ఆర్మీ సైనికునికి 'అన్‌వోర్డు' వ్రాసిన ఆ జాబులో యిలా ఉంది :

"ప్రియమైన రెడ్‌ఆర్మీసైనికుడా! ప్రపంచ చరిత్రలో 'రష్యన్ సైనికుడు ధైర్యసాహసాలలో నాగరిక ప్రపంచాన్నంతటినీ రక్షించాడు' అనే అధ్యాయాన్ని సోవియట్ బాల - బాలికలు, స్వాతంత్ర్యాన్ని కోరే యితర దేశాల బాల - బాలికలు మెరిసిపోయే కళ్ళతో, ఆనందంగా, అనేక శతాబ్దాల వరకు చదువుతారు. నువ్వు, నీతోడి సైనికులు, కలిసి వ్రాస్తూన్నది యీ అధ్యాయమే. ప్రపంచాన్నంతటినీ దాస్యశృంఖలాలలో బంధించివేయడానికి తలబెట్టిన నాజీ దురంతకులతో మీరు సల్పే పోరాట చరిత్రయే ఈ అధ్యాయం.

"ఈ రోజున మా నార్వే దేశాన్ని శత్రువు ఆక్రమించుకున్నాడు. అయినప్పటికీ, మేము గుండె నిబ్బరంతో పోరాడుతున్నాం. విముక్తి మాకు త్వరలోనే లభిస్తుందని మా ఆశ. విజయనాదాలతో ముందుకు పోతూన్న రెడ్ ఆర్మీ మీద, రెడ్‌ఆర్మీ నాయకులమీద, సోవియట్ యూనియన్‌ను అతి చాకచక్యంతో నడుపుతూన్న స్టాలిన్ మీద, నార్వే ప్రజలు తమ దృష్టిని కేంద్రీకరించారు. అందరికీ ఉమ్మడి శత్రువగు హిట్లరును ఓడించుటకై మీరుగావించే ప్రయత్నాలకు మా దేశస్థులు కృతజ్ఞులు.

"నేనిప్పుడిస్తూన్నది నాగుండెకాయలోని రక్తం. మీ గుండెలో కూడా అది ప్రవహిస్తే, అప్పుడది ఎంత వెచ్చగా కొట్టుకుంటుందో మీకే తెలుస్తుంది. మీ సైన్యం కొరకు, మీ దేశం కొరకు, మీకు ప్రియమైన ప్రతి వస్తువు కొరకు, ఆరక్తం ప్రవహిస్తుంది.

"త్వరలో మీకు, మీ రష్యన్ ప్రజలకు, విజయం లభించుగాక! ధైర్యస్థైర్యాలతోను, త్యాగదీక్షతోను, మీరు సంపాదించుకున్న శాంతి- సౌఖ్యాలు త్వరలో మీకు మళ్ళీ లభించుగాక!"

(4వ పేజీ తరువాయి) ఆత్మకూరుగ్రామచెరువు కట్ట తెగిపోతూంటే, రైతులు వెళ్ళి దానిని తక్షణమే బిగించి, పంటను కాపాడాలనే పట్టుదలతో పనిచేస్తూంటే, తాలూకా తహసీల్దారు రైతుల్ని, రైతువర్కర్లను నీచంగా బూతులు తిడుతూ, వారిని నిరోధించి, 3 వేల యకరాల భూమికి నీరు లేకుండా చేశాడు. ఇతరపైర్లసుమారు 15 వేల రూపాయలకు నష్టం వాటిల్లుటకు కారకుడయాడు.

ఇట్టి అనాలోచిత నిరంకుశ చర్యలను ప్రభుత్వం అరికట్టి, తహసీల్దారును అక్కడనుండి తొలగించాలనీ; నష్టానికి గురియైన వారికి రెమిషన్లు, అప్పులు యిప్పించాలనీ, చెరువుకు వెంటనే మరమ్మతులు ప్రారంభించాలనీ, కోరుతూ ఆత్మకూరు గ్రామంలో 22-10-43 వతేదీని సుమారు 500మందిరైతులుగల బహిరంగసభలో తీర్మానింపబడింది.

బోయలలో కృషి

★

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలోని బోయలను త్రాగుడు, దొంగతనం మొదలైన చెడుపోకళ్ళను మాన్పింపజేసి, అభివృద్ధిపరచడానికి స్థానిక యువకులు చాల కృషిచేస్తున్నారు. ఇందుకోసం బోయలలోని పెద్దలందరిని ఒక ప్రత్యేకసంఘంగా ఏర్పరచి, వారు యువకుల ప్రవర్తనను కనిపెడుతూ ఉండేలా చేశారు. యువకులను వాలంటీర్లుగా తరిఫీదు చేస్తూ, వారికి ప్రజాశక్తి మొదలయిన పత్రికలను చదివి వినిపిస్తున్నారు. ఈవిధంగా వెనుకబడియున్న సోదరప్రజల అభివృద్ధికై కృషి చేయడం యువకు లందరికి ఆదర్శప్రాయం.

బాలబాలికలకు

— దొడ్డమ్మ

ఈయేడు దీపావళి పండుగ వాతావరణాన్నే బాలసంఘాలు మార్చివేశాయి. ఉదాహరణకు గుంటూరు చూడండి. కొరిటపాడు (గుంటూరు ప్రక్కగ్రామం) నుండి బాలసంఘం, చేతులు రెండూ కట్టివేయబడిన హిట్లరు బొమ్మను బండిమీద కట్టుకొచ్చింది. అరండేల్‌పేట వచ్చేసరికి మరో ఊరేగింపు కలిసింది. అరండల్‌పేట బాలసంఘం రాక్షసిరూపంతో నాలుక వెళ్ళబెట్టిన 'టోజో' (జపాను) బొమ్మను ఊరేగింపుతో తీసుకవచ్చింది. వీరందరూ కలసి కొత్తపేట వచ్చేసరికి, వేలాడబడిన మెడతో టోజో బొమ్మను ఊరేగిస్తున్న బాలసంఘం కలిసింది. మరికొంతదూరం పోయాక పాత గుంటూరు బాలసంఘం కలిసింది. వీరంతా కలిసి ఊరేగింపు సాగించారు.

హిట్లరు బొమ్మను చూచి ఒకముసలమ్మ "ఈపీనుగ బలేగావుందే." అని అంది. అవును, చచ్చుపీనుగ! రష్యాలో చావుదెబ్బలు తింటున్నాడు!!

అందరూ పార్కుకుచేరారు. పార్కులో పాత గుంటూరు బాలికలు పాటలు పాడి కోలాటం వేశారు. తర్వాత అధ్యక్షత వహించిన ఉన్నవ గోపాలకృష్ణయ్యగారు, నరకాసురవధ లాగానే హిట్లరు టోజోల వధ ఎందుకవసరమో చక్కగా వివరించారు.

బొమ్మల్ని తగలబెట్టబోయేముందు పిల్లలంతా వాటిమీద కెగబడి ముష్టియుద్ధం ప్రారంభించారు. కొందరిని వదలించేసరికే బ్రహ్మాండమయింది. తర్వాత హిట్లరు- టోజో రాక్షసుల దహనసంస్కారం జరిగింది.

ఇలా ఒక్క గుంటూరులోనేకాదు. గుంటూరు జిల్లా అంతటా ఇంచుమించుగా ఇలాగే జరిగింది. శేకూరు, పొన్నెకల్లు, తుళ్ళూరు, క్రాప, తాడికొండ, నర్సాయపాలెం, బేతపూడి, రేపల్లె, పొన్నపల్లి, పల్లెకోన, బాపట్ల గ్రామాలలో ఈ మానవరూప రాక్షసులను తగలబెడుతుంటే వందలకొలది జనం విరగడి చూడటం మొదలుపెట్టారు.

ఈ ఉత్సవాలద్వారా ప్రజలకు జపాను ఫాసిస్టుల ప్రమాదాన్ని ఒకసారి జ్ఞప్తి చేశారు బాలబాలికలు. ఇంతేగాక, గుంటూరు కృష్ణాజిల్లాలలో యువజన సంఘాల సూచన ప్రకారం, బాలబాలికలు దీపావళినాడు చక్కగా ప్రవర్తించారు. దీపావళికి మందులు తగలేసి డబ్బు ఖర్చుచేయలేము. పోలవరం (బందరు తాలూకా) లో ఒక బాలుడు తెలియక మందుపొట్లం కట్టుకొన్నాడు. కాని దానిని వేలంవేసి వచ్చిన రు 2-5-6 లను బెంగాల్‌నిధికి పంపాడు.

దీపావళినాడు కృష్ణా గుంటూరు జిల్లాల రెండింటిలోను బాలసంఘాలు ప్రభాతభేరీలు, బహిరంగసభలు, ఆటలు- పాటలు- ఉపన్యాసాలలో పోటీలు జరిపి బహుమతులిచ్చారు. అందుచే బాలసంఘాల కృషిఫలితంగా, ఈ సంవత్సరం దీపావళి స్వరూపమే మారిపోయి, పండుగకు కొత్తశోభ వచ్చింది.

★ ★ ★

దీపావళి విశేషాలు చెప్పాను. మరికొన్ని ఆదర్శవంతంగా పనిచేసిన బాలసంఘాలను గురించి తెలిసికోండి.

గుంటూరుజిల్లా పొన్నెకల్లు గ్రామ బాలసంఘంవారు దసరా పండుగకు తోటి బీద బాలునికి లాగు చొక్కా కుట్టించి సహాయపడ్డారు. విశాఖతాలూకా మల్కాపురంలో ఒక కార్మికుడు చనిపోయాడు. ఇతడు తేగాడ (అనకాపల్లి తాలూకా) వాస్తవ్యుడు. సిందియా కంపెనీలో పనిచేస్తూ వుండేవాడు. ఈతని దహనసంస్కారంకోసం బాలసంఘం 7 రూపాయలు పోగుచేసి యిచ్చింది. ఈ కృషిని చూసి అదివరదాకా బాలసంఘానికి వ్యతిరేకంగాఉన్న ఒకబాలుడు సంఘంలోచేరాడు.

"సోవియట్ బాలబాలికలు" అనే పుస్తకంలోని విషయాలు వీరులపాడు (కృష్ణాజిల్లా) బాలసంఘానికి ఉత్సాహాన్ని ఇచ్చాయి. "స్వాతంత్ర్యం, శాంతి, అభ్యుదయం" అనే బాడ్జీలు తగిలించుకొని 100 మంది ఊరేగింపుచేశారు. ఇంటింటికి తిరిగి విత్తనాలు పోగుచేశారు. ఖాళీగాఉన్న కొందరి రైతుల స్థలాలలో త్రవ్వడం మొదలుపెట్టారు.

"దేశమందున బీదప్రజలకు తినగతిండి లేదురా!
తిండికై మనలాంటి పిల్లలు యెండి చస్తున్నారురా!"

అంటూ పాటపాడుతూ, ఆ పని పూర్తిచేశారు. మళ్ళ చేసి విత్తనాలు నాటారు. బెంగాలు, రాయలసీమలలో తిండిలేని బాలబాలికల ప్రాణాలు కాపాడుతామని శపథంచేశారు. ఎక్కువ పండించాలని పెద్దలైన రైతులలో దేశభక్తి రగల్చారు. దానికి మీరూ మీ గ్రామాలలో ఇదేవిధంగా కృషిచేయండి!

★ కార్మికలోకం:

యం. యస్. యం. రైల్వేకార్మికుల 17 వ వార్షికోత్సవం

యీ నెల 28, 29 తేదీలలో

మొదట ఈసమావేశాన్ని గుంటకల్లులో 21, 22 తేదీలలో జరపాలనుకున్నారు. కాని ఆ రెండు రోజులు కార్మికులకు జీతాలిచ్చే రోజులు కాబట్టి మహాసభను 28, 29 తేదీలలో (గుంటకల్లులోనే) జరపడానికి నిశ్చయించు కున్నారు.

యం. యస్. యం. రైల్వే కార్మిక సంఘ అధ్యక్షుడు, అఖిలభారత రైల్వే కార్మిక సమ్మేళన ప్రధానకార్యదర్శి అయిన కామ్రేడ్ గురుస్వామి మహాసభకు అధ్యక్షత వహిస్తారు. అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కామ్రేడ్ యస్. ఏ. డాంగే మహాసభను ప్రారంభిస్తారు. యస్. యస్. ఆర్. కార్మికసంఘ ఉపాధ్యక్షులు కామ్రేడ్ మక్దుమ్ పతాకోత్సవం జరుపుతారు.

సమావేశాన్ని గురించి కార్మికులలో మాత్రమేగాక ప్రజాసామాన్యంలో కూడా ఉత్సాహం కలిగించడానికి ఆహ్వానసంఘం తీవ్రకృషి చేస్తూంది. ప్రస్తుత పరిస్థితుల్లో రవాణా సౌకర్యాలయొక్క ప్రాధాన్యతను, రైల్వే కార్మికుల పాత్రను కరపత్రాలు, పోస్టర్లు, సభలద్వారా వివరిస్తున్నారు. మహాసభకు ప్రజాసామాన్యంయొక్క సానుభూతి సహకారాలను సంపాదించడానికి ప్రయత్నిస్తున్నారు.

"కొద్ది నెలల క్రితం యస్. ఐ. రైల్వే కార్మిక సమావేశానికి అయూనియన్ బ్రాంచీలన్నీ కలసి రూ 4300 విరాళాలు వసూలు చేశాయి. అదేవిధంగా యం. యస్. యం. కార్మిక సంఘంలో ప్రతి బ్రాంచి, విరాళాలిచ్చి, సమావేశాన్ని జయప్రదంచేయాల" ని ఆహ్వానసంఘం విజ్ఞప్తి చేసింది.

★

వేరుశనగ ఫ్యాక్టరీ కార్మికుల ఆందోళన

నందిగామతాలూకా కంచికచర్లలో ప్రస్తుతం 2 వేరుశనగఫ్యాక్టరీలు కొద్ది రోజులనుండి పనిచేస్తున్నవి. రెండు ఫ్యాక్టరీలలో 100 మంది కూలీలు, ప్రతిదినం ఉదయం 7 గం॥ల నుండి రాత్రి 8 గం॥ల వరకు, పని చేస్తున్నారు. అనగా రోజుకు 13 గంటల పని. కాని ఇంతవరకు కూలిరేటు నిర్ణయించలేదు. గత సంవత్సరం నిర్ణయించిన రేట్లే (రోజుకు 0-7-0 చొప్పున) యిస్తామని ఫ్యాక్టరీ యజమానులు అంటున్నారు. కాని గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినవి. ఈ అధిక ధరలలో గత సంవత్సర వేతనాలమీద పనిచేసి తమ కుటుంబాలను పోషించుకోవడం అసాధ్యమనుకొని కూలీలందరు సంఘాన్ని స్థాపించుకొన నిశ్చయించుకున్నారు.

ఈ నెల 9 వ తేదీన ఫ్యాక్టరీ కార్మికులు (డ్రైవర్లు, ఫైరుమన్లు, కాటాకూలీలు, పప్పు మోయువారు, గుమస్తాలు) గొర్రెపాటి బుచ్చయ్యగారి అధ్యక్షతను సమావేశమైరి.

కామ్రేడ్స్ జాలాది వెంకటేశ్వరరావు, వీరమాచనేని వెంకటేశ్వరరావు సంఘ అవశ్యకతను గూర్చి, నూటికి నూరుమంది సంఘంలో చేరవలసినఅవసరాన్ని గురించిఉపన్యసించారు

కార్మికులు వెంటనే సంఘాన్ని పెట్టుకుని 100 కి 100 మంది సంఘంలో చేరుటకు నిశ్చయించు కున్నారు. డ్రైవర్లు, ఫిట్టర్లు, ఆయిల్ మన్‌లకు ఇప్పుడున్న జీతాలను 100 కి 25 చొప్పున పెంచమని; కూలీలకు ప్రస్తుతం యిస్తున్న కూలిరేటుమీద సగం పెంచమని; పనిచేసే గంటలు నిర్ణయించమని ఫ్యాక్టరీ యజమానులను అడుగుటకు ఒక రాయబార కమిటీని ఎన్నుకున్నారు.

★ విద్యార్థులు - యువజనులు:

హెడ్‌మాస్టరుకూడా వ్యాపారేనా?

సత్తెనపల్లి (గుంటూరుజిల్లా) హైస్కూలు హెడ్‌మాస్టరు విద్యార్థులకోసమని రాజమండ్రి పేపరుమిల్లునుంచి 41 రీముల బాదామీ కాగితమూ; ఏ. శివి. రాజు కంపెనీ, బెజవాడ నుంచి 30 రీముల తెల్లకాగితమూ కంట్రోలు ధరకు తెప్పించారు. ఈకాగితాన్ని కంట్రోలు రేటుకన్నా ఎక్కువ రేటుకు విద్యార్థులకు స్కూలులో అమ్మించారని ఆంధ్రరాష్ట్ర విద్యార్థిసంఘ కార్యదర్శి రాస్తున్నారు. ఇలా గుంజిన ఎక్కువ మొత్తాన్ని తిరిగి విద్యార్థుల కిచ్చివేయమని కోరితే ఆయన నిరాకరించాడు. అధిక లాభాలకు కక్కుర్తిపడే ఈ హెడ్‌మాస్టరు ప్రవర్తన విద్యాలయాలకే తలవంపు. విద్యాలయాల అభివృద్ధికోరేవారందరూ ఇతని చర్యను ఖండించి, ఆ అధిక మొత్తాన్ని తిరిగి విద్యార్థుల కిచ్చివేసేలాచేయాలి.

విద్యార్థుల ఐక్యత ప్రిన్సిపాలును లొంగదీసింది

గత నెల 19 వ తేదీ రాత్రి మదనపల్లి కాలేజీ హాస్టలులో షణ్ముగప్ప అనే విద్యార్థిని ప్రిన్సిపాల్ అకారణంగా చెంపమీదకొట్టాడు. ఈ విషయం చర్చించడానికి విద్యార్థులందరూ (250 మంది) సమావేశమయారు. సమావేశం జరపడానికి వీల్లేదు, పొమ్మని ప్రిన్సిపాల్ బెదిరించినా ఎవ్వరూ మీటింగు నుండి వెళ్ళలేదు. ప్రిన్సిపాల్ షణ్ముగప్పను కొట్టినందుకు బహిరంగం క్షమార్పణ కోరుకోవాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

సమావేశం ఆఖరున ప్రిన్సిపాల్ మళ్ళా వచ్చి పద్మనాభరెడ్డి అనే విద్యార్థిని కాలేజి నుంచి తొలగించానని చెప్పిపోయాడు. ఈ మాటలకు ఎవరూ లెఖ్ఖచేయలేదు.

మర్నాడు 10 మ ది విద్యార్థి ప్రతినిధులు సమావేశ తీర్మానాన్ని ప్రిన్సిపాల్ దగ్గరకు తీసుకువెళ్ళారు. ప్రిన్సిపాల్ విద్యార్థులందరినీ సమావేశపరచి, తాను తొందరపడి షణ్ముగప్పను కొట్టానని క్షమార్పణ కోరుకున్నాడు. పద్మనాభరెడ్డిమీద తీసుకున్న చర్యనుకూడ విద్యార్థుల కోరికమీద ఉపసంహరించుకున్నాడు.

ఇలా ప్రదర్శితమైన ఐక్యతాశక్తిని విద్యార్థులందరూబలపర్చుకోవాలి. చేసినతప్పును ఒప్పుకున్న ప్రిన్సిపాల్‌గారిచర్య సంతోషించతగ్గది.

అన్నార్తులకు తోడ్పాటు

చినపాలపర్రు (గుడివాడ తాలూకా) గ్రామానికి గతనెల 30 వ తేదీని నలుగురు ఆకలిబాధితులు వచ్చారు. ఈ విషయం గ్రామ యువజన, బాలసంఘాలు తెలిసికొని వెంటనే ఊరంతా తిరిగి కరువు పరిస్థితులనువివరిస్తూ బియ్యము, డబ్బు వసూలుచేసి ఆ అన్నార్తులకిచ్చారు. ఆ రాత్రి ఒక సభను ఏర్పాటుచేసి దేశంలోని కరువు పరిస్థితినిగురించి, కరువు నివారణ మార్గాలను గురించి ఉపన్యాసాలిప్పించారు.

"కొత్తపంట పైరుమీద ఉంటుండగానే తిండి దొంగలు అధికధరలకు కొనేసి దొంగ మార్కెట్టులో నిలవచేస్తున్నారు. దీనివల్ల బెంగాల్ పరిస్థితులు దేశమంతటా అలముకొనే ప్రమాదం ఉంది. దానితో దేశం నిర్వీర్యమయిపోయి, జపాను దురాక్రమణకు అవకాశం కలిగిస్తుంది. ఈ పరిస్థితుల్లో ప్రతి గ్రామాన్ని ఒక రక్షణదుర్గంగా చేసుకోవలసిన బాధ్యత ప్రజలపై నుంది. ప్రతిగ్రామంలోను ప్రజలందరూ కలిసి ఆహారకమిటీలను ఏర్పాటుచేసుకొని కరువు రాకానికి తావులేకుండా చేయాలి. దేశరక్షణ కార్యక్రమంలో ఇదే నేడు మన ప్రధమ కర్తవ్యం." అంటూ కృష్ణాజిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కంఠంనేని చలపతిరావుగారు ఈ నెల 8 వ తేదీని కంచకచర్ల (నందిగామ తాలూకా) గ్రామ ఆహార సభను ప్రారంభించారు. ఆహార సమస్య విషయంలో కమ్యూనిస్టులు చేస్తున్న కృషిని డాక్టరు బుద్ధిరాజు సుబ్బారావుగారు ప్రశంసించారు. గ్రామ ఆహారకమిటీని ఏర్పరచుకోడానికి రైతులందరూ అంగీకరించారు. డబ్బు, ధాన్యం పోగుచేయడానికి ఒక ఆర్గనైజింగు కమిటీని ఎన్నుకున్నారు. ఆహార కమిటీకి వీరమాచనేని వెంకటేశ్వర్రావుగారు 5 పుట్ల ధాన్యం, మల్లెల నరసయ్యగారు రు 100 లు వాగ్దానంచేశారు.

గ్రామైక్యతకు ఆహార కమిటీలు సాధనాలవుతున్నాయి

ఆహారసమస్యపై గ్రామైక్యత

గుడివాడ తాలూకాలో రావులపాడు అని ఒక గ్రామం. గతనెలలో ఈ గ్రామంలో ఆహార కమిటిని ఎన్నుకున్నారు. ఈ ఆహార కమిటీ కృషి ఫలితంగా గ్రామ రైతులు అప్పుగా కాకుండా విరాళంగా 10 బస్తాల ధాన్యం కమిటీకిచ్చారు. కమిటీ దీనిని శాశ్వత ఫండుగా ఉపయోగిస్తూ వ్యవసాయకూలీలకు ధాన్యం అప్పు ఇస్తూంది. ఈ విధంగా ఆహారకమిటీ గ్రామంలో రైతుకూలీ సామరస్యానికి చిహ్నమయింది.

ఈ తాలూకాలోనే పెద పాలపర్రు గ్రామంలో కొందరు రైతులు 83 కూలీ కుటుంబాలకు 44 బస్తాల ధాన్యం నాము లేకుండా అప్పు ఇచ్చారు.

గన్నవరం తాలూకాలోని అగినిపర్రు గ్రామంలో కూడా ఇలాగే జరిగింది. ఆ గ్రామంలో గతనెల ఆహారకమిటీ ఏర్పడింది. 40 బస్తాల ధాన్యం వడ్డీలేకుండా ఈ కమిటీ కిచ్చి కూలీలకు సప్లయి చేయించడానికి రైతులు అంగీకరించారు. అన్ని తరగతుల రైతులు ధాన్యం చందాలిచ్చారు. గ్రామకూలీ సంఘం తీసిన లెక్కలప్రకారం, కూలీసంఘం ద్వారానే ఈ ధాన్యాన్ని కూలీ కుటుంబాలకు పంచి ఇచ్చారు.

కొల్లిప (గుంటూరుజిల్లా, తెనాలితాలూకా) గ్రామంలో ఈమధ్యనే రైతు సంఘం ఏర్పడింది. జట్టీ (నాము) పద్ధతి లేకుండా అప్పుగా వ్యవసాయ కూలీలకు ధాన్యంఇవ్వడానికి ఈ సంఘం తీర్మానించింది. గ్రామంలోని రైతులు కొందరు రైతుకూలీ సామరస్యంయొక్క అవసరాన్ని గుర్తించి 60 బస్తాలు ఇచ్చారు. వీటిలో 55 బస్తాల ధాన్యాన్ని 85 కుటుంబాలకు పంచిఇచ్చారు.

★

కిరసనాయిల్ కరువు

గత నెల చివరి రోజుల్లో నల్లగొండ (నైజాం) లో సుమారు 12 గ్యాలనుల తెల్ల నూనె అమ్ముతుండేవారు. ప్రతి మనిషికీ అర్థణాకు అర్థ పావుశేరు మాత్రమే అమ్ముతుండేవారు. దానితో ఎలాగో ఒకలాగు సర్దుకుపోయేవారు. కాని 15 రోజులు ఇలా గడచిన తరువాత ఒక వారం రోజులు నూనె అమ్మడం నిలిపివేశారు. ప్రజలు ఆముదంతో కాలం గడపుకోవలసివచ్చింది. కిరసనాయిల్ ధరకు ఆముదం ధర షుమారు మూడింతలు. ఇలా కొన్నాళ్ల గడచిన తరువాత 4 గ్యాలనుల ఎర్రనూనె తెచ్చి అమ్మారు. ఇది ఏ 100 - 150 మందికి మాత్రమే సరిపోయేది. ఈవిధంగా క్రమమైన సప్లయిగాని, సవ్యమైన పంపకంగాని లేకపోవడంవల్ల ప్రజలు దీపపు వెల్తురుకోసం మహా అవస్థ పడుతున్నారు.

కాటూరు గ్రామం (కృష్ణాజిల్లా)లో రెండేళ్ళనుంచీ జనాభా లెక్కలనుబట్టి గ్రామ రైతు సంఘం కిరసనాయిలు సక్రమంగా పంచుతూ వచ్చింది. ఇంతలోనే కొత్తలెక్కలు తీసి రేషనింగ్ అమలుజరుపాలని పై అధికారులు గ్రామాధికారికి ఉత్తరువులిచ్చారు. ఈలెక్కలు కొంతవరకు రైతుసంఘం సప్లయి చేసింది. కాని పూర్తి లెక్కలిచ్చేలోగా లెక్కలను ఎలాగోఒకలాగా పూర్తిచేసి గ్రామంలో కొత్త పంపకం ప్రారంభించాడు. ఈ పంపకం హెచ్చుతగ్గులతో ఉంది చాలా అసంతృప్తి కలిగిస్తూంది. అవకతవకలను సరిచేయవలసిందని ప్రజలు ఆందోళన చేస్తున్నారు.

ఇలాంటి పరిస్థితులు ప్రజల్లో చాల అందోళన కలిగిస్తాయి. కాబట్టి, కిరోసిన్ సప్లయి సాఫీగా ఉండేలాగు, ప్రజాసంస్థల సహకారంతో పంపకం సాగించడానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలి.

ఈఅన్యాయాన్ని ప్రజలు అరికట్టాలి

కృష్ణాజిల్లా పెదముత్తేవి గ్రామంలో కిరసనాయిలు పంపకంలో సిగ్గుపడవలసిన అన్యాయము ఒకటి జరుగుతూంది. గ్రామస్థులకు ½ కాయ చొప్పున పంచుతున్నారు. కాని, మాలపల్లెవారికి యింటికి 0–1–0 నూనె మాత్రమే యిస్తున్నారు. ఈ అన్యాయాన్ని అరికట్టవలసిందని మాలపల్లెవారు డెప్యూటీ కలెక్టరుని ఎంతో కోరగా ఆయన హరిజనుల 250 ఇండ్లకు 3 డబ్బాల నూనెను మాత్రం ప్రత్యేకించాడు. ఇది చాలదు. గ్రామస్థులతో పాటు మాలపల్లెవారికికూడా సక్రమంగానూనె పంచేలా ప్రజలు అధికారులమీద ఒత్తిడి తేవాలి—గ్రామ ఐక్యతను కాపాడాలి.

కర్నూలు తాలూకాలో

కర్నూలు తాలూకాలో తిప్పాయపాలెం, శకునాల, బ్రాహ్మణపల్లి గ్రామాల రైతుకూలీలు కలిసి 400 మంది తమకు కిరోసిన్ సప్లయి హెచ్చించాలనీ, మూడు గ్రామాలకు రెండు డిపోలు పెట్టించాలనీ డెప్యూటీకలెక్టరుకు మహాజరు పంపుకున్నారు. తాలూకా రైతుసంఘఆర్గనైజరు, బైరాపురం జయరామరెడ్డిగారు యీ మహజరు పట్టుకొని రాయబారం వెళ్ళారు. రెండు డిపోలు పెట్టించడానికి డెప్యూటీకలెక్టరు అంగీకరించాడు. కాని కిరోసిన్ సప్లయి హెచ్చించడానికి అవకాశం లేదన్నారు.

★ యుద్ధసమీక్ష

కీవ్‌కు పశ్చిమంగా 80 మైళ్లలో రెడ్ ఆర్మీ

— తుమ్మల వెంకటరామయ్య

క్రీవ్‌ను వశపరచుకొన్న రెడ్‌ఆర్మీ బహుముఖాలుగా విజృంభించింది. రెడ్‌ఆర్మీ పురోగమనం అతివేగంగా సాగుతోంది. కీవ్ వశమయిన మొదటిరోజుల్లో రోజుకు 20 మైళ్ళ చొప్పున ముందడుగు వేసిందంటే, రెడ్‌ఆర్మీ ఉధృతం తెలిసికోవచ్చు.

కీవ్‌ను పట్టుకొన్న రెడ్‌ఆర్మీ వారం రోజులలో మరొక అఖండవిజయం సాధించింది. జితోమిర్ రెడ్‌ఆర్మీ వశమయింది. ఇది లెనిన్‌గ్రాడ్ - ఒడెస్సా రైలు మార్గంలో ఉంది. కీవ్‌కు పశ్చిమాన 80 మైళ్ళలోఉంది. జితోమిర్ ముఖ్యమైన కీలకస్థానం. ఇది వశమవడంతో, లెనిన్‌గ్రాడ్ - ఒడెస్సా రైలుమార్గంలో రెండుచోట్ల గండికొట్టబడింది. ఇదివరకే నెవెల్‌వద్ద ఒకగండికొట్టబడివుంది. అందుచే జర్మనుసైన్యాలు ఉత్తరంనుండి దక్షిణానికి నిర్విఘ్నంగా తిరగడమనేది పోయింది. యుద్ధానికి పూర్వపు (1939 సెప్టెంబరు) సరిహద్దులు మరింత సమీపానికి వచ్చాయి. ఒడెస్సా - వార్సా రైలుమార్గానికి జితోమిర్ సుమారు 20 మైళ్ళలోనే వుంది. కీవ్‌కు వుత్తరంగా పోతున్న సోవియట్ సేనలు అప్పుడే 60 మైళ్ళు ముందుకు పోయాయి. నీపర్‌నదీ ప్రిపెటు బురదనేలా కలిసేచోటును సమీపించుతున్నాయి. ఇక్కడ ప్రిపెట్ బురదనేలకు జర్మన్లను తరిమి వారి పని పట్టించాలనిరెడ్‌ఆర్మీప్రయత్నించుతోంది. గోమెల్‌కు వెనుకవైపున (పశ్చిమంగా) రిచెట్సావుంది. రిచెట్సాకు దక్షిణంగా యుద్ధాలు జరుగుతున్నాయి. వీటి ఉద్దేశం గోమెల్‌ను పక్కవాటుగా క్రమ్మి పట్టుకోవడం. మరొకవైపున కీవ్‌కు వాయువ్యంగానున్న కొరోస్టెన్ వైపుకు రెడ్‌ఆర్మీ పురోగమించుతుంది. అప్పుడే కొరోస్టెన్‌ను మూడువైపుల చుట్టవేసింది. కొరోస్టెన్ పోలండుకు పోయే ముఖ్య రైల్వే జంక్షన్. మరొక సేన ఒడెస్సా వార్సారైలులో ముఖ్యపట్టణం అయిన బెర్డిచెవ్ వైపుకుపోతోంది.

ఇక కీవ్‌కు దక్షిణంగాను ఆగ్నేయంగాను కూడా పురోగమనం చాల జోరుగా సాగుతోంది. 2 రోజులలో కీవ్‌కు నైరుతిగానున్న ఫాస్టావ్ రైల్వే జంక్షన్ వశమయింది. దీనితో నీపర్ మలుపులోని జర్మను సైన్యాలకు మరింత ప్రమాదం హెచ్చింది, ఇంతేగాదు. కీవ్‌కు ఆగ్నేయంగా 50 మైళ్ళ దూరంలో పెరియాస్లావ్ వద్ద నీపర్‌నదిపై వంతెనముఖాలు ఏర్పరుచుకొన్న రెడ్ ఆర్మీతో, కీవ్‌నుండి వచ్చిన సైన్యాలు కలిశాయి. ఇందుచే తుత్తునియలై పోతున్న నీపర్ మలుపులో జర్మను సైన్యాలస్థితి అవసానదశకు వచ్చింది.

క్రిమియాలో కెర్చికోసం భీకరయుద్ధం జరుగుతోంది. ప్రచండ తుపానును సైతం లెక్కచేయక కెర్చ్ జలసంధిని రెడ్‌ఆర్మీ దాటుతోంది.

ఇక మధ్యరంగంచూదాం. నెవెల్‌వద్ద కొత్త దాడి ప్రారంభమయింది. ఇది ఉత్తరం నుండి దక్షిణానికి ఉరుకుతోంది. విటెబెస్కును ప్రక్కవాటుగా క్రమ్మడానికి ఉద్దేశించబడింది. ఇంతేగాక పోలిష్ సరిహద్దు (ప్రాత సరిహద్దు)ను సమీపించుతోంది. నెవెల్‌నుండి మరొక సోవియట్ పంక్తి లాట్వియా సరిహద్దు ముఖం పట్టింది.

సోవియట్ విజయాలతో దిగ్భ్రమ చెందిన ప్రజలకు ధైర్యం నూరిపోద్దామని హిట్లరు మళ్లా పెదవి విప్పాడు. అతని ఉపన్యాసం



ఒకప్రక్క బెదరింపులతో, మరొక్కప్రక్క దంభాలతోను నిండివుంది. "ఇటలీ యుద్ధం చూడండి! ఎంత నెమ్మదిగా వుందో రెండవ రంగం తెరిచారా అందుకు సిద్ధంగాఉన్నాను. అమెరికాదూరంగావుంది. దగ్గరవున్న బ్రిటన్ పని పడతాను. జర్మనీలో కొంత మంది కుట్రలుసల్పుతున్నారు. వాళ్ళని హతమారుస్తున్నాను. విధి నన్ను ఒక మహాకర్తవ్యాన్ని నెరవేర్చమని నియమించింది. అది మధ్యలో నన్ను భగ్నంచేయదు. ఇప్పుడు పొందే నష్టాలకంటె, ఓడిపోతే మరీనష్టంపొందుతాం. ఒకవేళ ప్రజలు ఈవిషమపరీక్షకు నిలవక లొంగిపోయారా, వాళ్ళకోసం నేను కంట తడిపెట్టను." ఇదీ అతని ఉపన్యాస సారాంశం. హిట్లరు ప్రజలను, ఓడిపోతే మరింత కష్టంసంప్రాప్తిస్తుందని పురిఎక్కించి ఎలాగో గుండెనిబ్బరం కాపాడాలని చూస్తున్నాడు. కాని లాభంలేదు. అతని దర్పాలకు విలువకూడా పోయింది. బ్రిటనును ఎంత బెదరించినా, నాల్గు బాంబులు వేయగల్గుతాడేమో గాని అంతకంటె చేసేదేమీ లేదు. చర్చిల్ అంగీకరించినట్లు జర్మనీకి 400 డివిజన్లు ఉన్నాయి. అందులో 257 దాకా సోవియట్ యుద్ధరంగానికే అంటిపెట్టుకొని వున్నాయి. అలాంటప్పుడు బ్రిటనుపైన ఏదో చెయ్యడానికి ఇతనికి వ్యవధిగాని, సాధన సంపత్తిగాని ఏమీలేదు. ఈ బెదిరింపుల ముఖ్యోద్దేశ్యం బ్రిటన్‌లోని ఫాసిస్టు అనుకూలురను లేవగొట్టడానికే. హిట్లరు [illegible] తర్వాత గోబెల్సు ఉపన్యాసం దానిని స్పష్టపరుస్తోంది. "ఇదిగో బోల్షివిక్ భూతం వస్తోంది. యూరప్‌నంతా దానికెందుకు అప్పజెప్పుతారు? మా మాట వినండి. లేదూ మీ పనిపడతాం." అన్న ధోరణిలో వుంది ఇతగాడి ఉపన్యాసం.

మాస్కో సమావేశం నాజీలకు ఆశాభంగం కలిగించింది. అయినా మిత్రరాజ్యాలలో చీలికలు కలిగించాలనే భావంతో యిలాంటి ఉపన్యాసాలు గావించుతున్నారు. వీళ్ళ ఆటలు కట్టించడానికి ఒకేమందువుంది. అది రెండవ రంగం. యుద్ధాన్ని త్వరలో ముగించాలనే నిర్ణయానికి యేకగ్రీవంగా మిత్రరాజ్యాలు వచ్చినా, వెంటనే రెండవరంగం తెరిచేటట్లు లేరు. చర్చిల్ ఉపన్యాసమే యిందుకు నిదర్శనం. చర్చిల్ సోవియట్ యుద్ధనైపుణ్యాన్ని బాగానే ప్రశంసించాడు. కాని, 1944 లో గాని నిశ్చితయుద్ధాలు జరగవన్నాడు. ఎట్టినిర్ణయాలు జరిగినా, అవి ఆచరణలోకిరావాలంటే ప్రజల ఒత్తిడి అవసరం. అందుచేతనే స్టాలిన్ తన ఉపన్యాసంలో రెండవరంగాన్ని గురించి నొక్కి చెప్పాడు. బ్రిటిష్—అమెరికన్ ప్రజలు కూడా ఒత్తిడిచేస్తున్నారు.

ఆక్రమిత దేశాలలోను, హిట్లరుక్రింద బానిస దేశాలలోను స్వాతంత్రం - శాంతి అనే నినాదాలపైన ఐక్యతా ప్రతిఘటన హెచ్చుతోంది. ఈ ప్రతిఘటనను నడిపేవారు ఆదర్శవంతంగా వుండాలి.

కాని ఫాసిస్టు దురాక్రమణవల్ల ఇప్పటికి పాఠం నేర్చుకోనివారున్నారు. ఉదాహరణకు ఫ్రెంచి నేషనల్ కమిటీలోని సామ్రాజ్యవాదులు లెబనాన్ యెడల ప్రవర్తించిన విధం చూడండి.) (పూర్తి వివరాలకు సంపాదకీయం చూడండి.)

ఫ్రెంచి నేషనల్ లిబరేషన్ కమిటీని స్వాతంత్ర్యంకోరే అన్ని శక్తులూ బలపరిచాయి. జనరల్ డీగాలీకి వ్యతిరేకంగా బ్రిటన్ అమెరికాలు ఫాసిస్టు అనుకూలురయిన డార్లాన్ - జీరోలను బలపరుస్తుంటే ప్రపంచమంతా డీగాలీ పక్షాన నిలచింది. చివరికి డీగాలీ జయించాడు. ఇటీవలనే జీరోను అధ్యక్షత పదవినుండికూడా తీసివేసి స్వరసేనానిగా నియమించినందుకు అందరూ హర్షించారు. ఇట్టి స్థితిలో ఫ్రెంచి కమిటీ వాగ్దానభంగంచేసి లెబనాన్ దేశభక్తులను జైళ్ళలోపెట్టి నియంతృత్వ పద్ధతు లవలంబించడం గర్హనీయం. ఇది ఒక విషయాన్ని జ్ఞప్తిచేస్తోంది. పాము కోరలలో కప్ప చిక్కిందట. ఆకప్పమీద ఈగవాలిందట. పాముకు చిక్కిన ఆకప్ప ఈగను మ్రింగాలని ఆలోచిస్తున్నదట! ఆ కప్పలాగానే వుంది ఫ్రెంచి నేషనల్ కమిటీ వైఖరి. మిత్రరాజ్యాలూ, మిత్రరాజ్య ప్రజలూ ఇందులో కలుగజేసికొని లెబనాన్ స్వాతంత్ర్యాన్ని పునరుద్ధరించి, ఫ్రెంచి కమిటీకిఏర్పడ్డ ఈమచ్చను తొలగిస్తారని ఆశించుతున్నాం.

15—11—1943

మంగళాపురం కేసులో శిక్షలు తగ్గించబడ్డాయి

చల్లపల్లి జమీందారుకు — మంగళాపురం వ్యవసాయ కూలీలకు మధ్య భూమివిషయమై వచ్చిన తగాదాలో 25–10–43 వ తేదీని డెప్యూటీకలెక్టరుచే విధించబడిన కొన్నిశిక్షలు మద్రాసు హైకోర్టులో తగ్గించబడ్డాయి.

రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి కామ్రేడ్ రాజేశ్వరరావుకు, మరి 5 గురికి, 3 సెక్షన్లప్రకారం విధించబడిన 3 నెలల శిక్ష 1 నెలకు తగ్గించబడింది. ఈ కేసులోనే జుల్మానా విధించబడిన 45 గురు వ్యవసాయ కూలీలకు జుల్మానా ఖాయం చేశారు. గట్ల కేసులో కామ్రేడ్ నారాయణరావుకు, మరొక కామ్రేడ్‌కు, విధించబడిన 2 నెలల శిక్ష, మిగతా 13 గురికి విధించబడిన జుల్మానాలు ఖాయంచేయబడ్డాయి.

ఈనెల 5, 11 తేదీలలో హైకోర్టుజడ్జి కేసులను విచారించి, పైవిధంగా తీర్పు చెప్పాడు.

మన రాజకీయాలు

(2 వ పేజీతరువాయి) నాయకుల మధ్య హోరాహోరీ పోరాటంజరుగుతోంది. ఈపోరాటంలో వేలకొద్దీకరువుబాధితులు నశించిపోతున్నారు. తిండిదొంగలు బలపడి, స్వేచ్ఛావిహారం చేస్తున్నారు. తక్షణమే బెంగాల్‌లో సంయుక్త మంత్రివర్గం యేర్పడి, రేపు డిసెంబరు కోతలలో లభించే పంటనయినా తిండిదొంగల కర్పించకుండా జాగ్రత్తపడకపోతే, బెంగాలు సర్వనాశనం కాకతప్పదు. బెంగాల్ దేశభక్తులు, లీగ్ మంత్రివర్గం యిందుకు వెంటనే తగిన సన్నాహాలు ప్రారంభించడంఅవసరం.

బెంగాల్ రాష్ట్ర ముస్లింలీగ్ కౌన్సిల్ నవంబరు మొదటి వారంలో సమావేశమై, తిండిదొంగల అధికారాన్ని నిర్మూలించుటకు కొన్ని సూచనలిచ్చింది:

—రాష్ట్ర మంతటా అనధికార కమిటీలను నిర్మించి, వాటికి తగినంత పెత్తనమియ్యాలి.

—ప్రభుత్వంచే నడుపబడుతూన్న రిలీఫ్ కమిటీలను ఆహారకమిటీలతో కలిపివేయాలి.

—ఇప్పుడున్న ఆహార పదార్థాలను ఆహార కమిటీలద్వారా ప్రజల కందజేయాలి.

—ఈ ఆహార కమిటీలే రాబోపు డిసెంబరు పంటను కొనాలి.

—ఇతర జీవితావసర వస్తువుల ధరలపై కంట్రోలు పెట్టాలి.

—మ్యునిసిపాలిటీలున్న పట్టణాలన్నింట్లోను ప్రభుత్వ డిపోలను తెరవాలి.

—తిండిదొంగలపై కఠిన చర్యలుతీసుకోవాలి.

అనగా, అఖిలభారత ముస్లింలీగ్ ఆమోదించిన తీర్మానాన్ని అమలులో పెట్టమన్న మాట. ఈ కార్యక్రమం పూర్తిగా నెరవేరాలంటే బెంగాల్‌లో సంయుక్త మంత్రివర్గం అవసరం. అపుడే ఆహారకమిటీలకు ప్రధాన రాజకీయ పార్టీలన్నిటి సహకారం లభించుతుంది.

చర్చిల్ ప్రధాని మూర్ఖత్వం

పంజాబులోను, బెంగాల్లులోను, ప్రధాన రాజకీయ పార్టీలు తమ బాధ్యతను గుర్తెరిగి ప్రజల్ని కరువు బాధ నుండి కాపాడటానికి ఏకం కావలసిన అవసరం ఎంత ఉందో చర్చిల్ ప్రధాని యొక్క మూర్ఖపుపంధా వల్లనైనా మనం తెలుసుకోవలసియుంది. బ్రిటిష్ సామ్రాజాన్ని నిలబెట్టుకోవడం తన కర్తవ్యమని మొన్న పార్లమెంటులో చర్చిల్ మరొకసారి ప్రకటించాడు. తన కాబినెట్ పునర్నిర్మాణంలో మళ్ళీ అమెరీనే ఇండియా కార్యదర్శిగా ఉంచుకున్నాడు. మన దేశసమస్యపట్ల బ్రిటిష్-అమెరికన్ప్రజలు చేసేఆందోళనతోబాటు, మన దేశంలో లీగ్-కాంగ్రెసు-హిందూమహాసభలు ఐక్యతతో సంయుక్తమంత్రివర్గాలను నిర్మించిననాడు చర్చిల్ - అమెరీల యీపాడుపంధాను సులభంగా తలక్రిందుచేయవచ్చు. జాతీయప్రభుత్వాన్ని స్థాపించి, ఆహార సమస్యను జయప్రదంగా పరిష్కరించుకోవచ్చు.

బెంగాల్ రాష్ట్రేతరులు కూడా తమ సోదిసోదరుల్ని కరువు రాక్షసినుండి కాపాడాలి. చొరవతో ముందుకు వచ్చి సహాయంచేయకపోతే, నేడు బెంగాల్‌కు పట్టిన గతి రేపు తమకుకూడా పట్టగలదనే విషయాన్ని మరువకూడదు.

15—11—43.

★ చిన్న కథ

పొరుగింటబ్బాయి

— మానేపల్లి తాతాచార్య

బడి వదలగానే కేరింతలుకొడుతూ పిల్లలంతా బయటికి వురికారు. బుల్లెయ్య పలకా పుస్తకాలు చంకలోపెట్టి, రెండవచేతితో జారిపోతున్న లాగు ఎగదీసుకుంటూ, ఇంటిత్రోవ పట్టాడు. వాళ్ళ పొరుగింటి అబ్బాయి శేషు బుల్లెయ్యకు కొంచెం వెనుక నడుస్తున్నాడు. బుల్లెయ్యకు శేషు సంగతేమీ నచ్చలేదు.

"అబ్బే ! వాడెప్పుడూ అంతే. ఎవ్వడితోనూ కలిసిరాడు. ఒంటిపిల్లి రాకాసిగాడు. ప్రతిదాంట్లోనూ పేచీపెడుతుంటాడు. కలుపుగోరుతనం లేనేలేదు. మొన్నటికి మొన్న గోటీబిళ్ళ ఆడుతుంటే, పేచీపెట్టి ఆట అంతా పాడుచేశాడు. తానే ముందు ఆడతానంటాడు. అందరినీ ఆటకు పిలుచుకువచ్చిన నేనుపోయాను—వాడే ముందు ఆడాలట. చివరికి ఆట సాగకుండా అంతా పాడుచేశాడుగా !.... పేచీకోరు ! !"

బుల్లెయ్య, శేషు మూడురోజులబట్టి మాట్లాడుకోవడంలేదు. అంతకుముందు కూడా యేమంత ఎక్కువ స్నేహంగా వుండేవారు కారు. ఎప్పుడూ కీచులాడుకుంటూనే వుండేవారు—ఇంతకూ ఇద్దరూ యిరుగు పొరుగువారే !

బుల్లెయ్య యిలా ఆలోచించుకుంటూ నడుస్తున్నాడు. కరణంగారి ఇంటిముందు కుక్క విషయము మరచేపోయాడు. కుక్క మొరుగుతూ బుల్లెయ్యమీదకు ఉరికింది.

"అమ్మో !" అని కేకవేశాడు బుల్లెయ్య. చేతిలో పలక, పుస్తకాలు క్రిందపడిపోయినై. కుక్క అతని చొక్కా పట్టి లాగుతున్నది. భయంతోఏమీచేయలేక గట్టిగాఏడుస్తున్నాడు.

శేషు, బుల్లెయ్య కేక విని ముందుకు చూచాడు—పాపం ! బుల్లెయ్యను కుక్క కరిచేస్తుందేమో ! !— బుల్లెయ్య తనతో పోట్లాడిన సంగతి జ్ఞాపకానికి రానేలేదు, శేషుకి. ముందుకు పరుగెత్తాడు. తన పలక తీసుకొని కుక్క వీపుమీద రెండుమూడుసార్లుకొట్టాడు. కుక్క పారిపోయింది—పలక మాత్రం పగిలిపోయింది.

బుల్లెయ్య వెక్కి వెక్కి యేడుస్తున్నాడు. భయంచేత దడ పుట్టి మాట్లాడలేకుండా ఉన్నాడు. శేషు తన పగిలిపోయిన పలక, బుల్లెయ్య పుస్తకాలు, తానే పట్టుకొని బుల్లెయ్యను మెల్లగా నడిపించుకుంటూ తీసుకువెళ్ళి వాళ్ళ యింటికాడ దిగవిడిచాడు.

బుల్లెయ్య తల్లి— "ఏమి నాయనా ! ఏమి నాయనా !" అని గాభరాపడుతూ బయటికి వచ్చింది. బుల్లెయ్య యేమీ చెప్పలేకుండా వెక్కి వెక్కి యేడుస్తున్నాడు.

"పరే, బడినుంచి వస్తుంటే— కరణంగారి కుక్క మీఅబ్బాయిని కరువవచ్చింది, నేనేం దాన్ని పలకతో కొట్టి మీఅబ్బాయిని తీసుకువచ్చాను-" అని శేషు బుల్లెయ్య తల్లితో చెప్పుతూ బుల్లెయ్య పుస్తకాలు ఆమె చేతికి యిచ్చి, తన పగిలిపోయిన ప[illegible] తీసుకొని వెళ్ళిపోయాడు.

బుల్లెయ్య ఇంకా వెక్కి-వెక్కి ఏడుస్తూనే ఉన్నాడు. తల్లి అతనిని లోపలికి తీసుకుపోతూ, "చూచావా బాబూ ! ఇద్దరినీ జతగా బడికి వెళ్ళమంటే నువ్వు వినవు. వాడితో ఎప్పుడూ కీచులాడుతుంటావు. నీకోసం వాడు పలక కూడా పగలకొట్టుకున్నాడు. పాపం ! వాడి అమ్మా-నాన్నా కొడతారేమో" అన్నది.

బుల్లెయ్యకు ఆసాయంత్రం కలిగిన దడ వల్ల ఆరాత్రి అన్నం కూడా తినబుద్ధికాలేదు. వాళ్ళ అమ్మ పోరుమీద కొద్దిగా తిన్నాడు. చదువుకోను బుద్ధిపుట్టక పడుకున్నాడు. నిద్ర కూడా రాలేదు. బుల్లెయ్య చిట్టిబుర్ర తీవ్రంగా పనిచేయసాగింది.

"....శేషుకి నేనంటే నిజంగా కిట్టదా ?.... అలాగయితే యివాళ కుక్క నామీద పడితే, తానెందుకు ఆదుర్దాతో పరుగెత్తుకు వచ్చి దాన్ని తోలేశాడు ? తన పలక కూడా పగలగొట్టుకున్నాడే—నాకోసం ! అబ్బే, నామీద వాడికి ద్వేషం లేదు....అయితే, మరి నాతో ఎందుకు కలిసిరాడు ? ప్రతీదానికి యెందుకు పేచీపెడుతుంటాడు ?...." ఆకారణం ఏమిటో రేపుతేల్చుకోవాలని అతనికి పట్టుదల కల్గింది.

మర్నాడురోజూకన్నా ముందులేచి బడికి తయారయ్యాడు. గబగబా శేషుయింటికి వెళ్ళి అతడ్ని కూడా బడికిపిలిచాడు. ఇద్దరూ కలిసి వెళ్ళుతుండగా - శేషూ, మనిద్దరం జతగా వుందాంవేం ?" అన్నాడు బుల్లెయ్య

"నువ్వేగదటరా నన్ను యెందులోనూ కలవనియ్యవు" అన్నాడు శేషు

"శేషూ, నిన్నెప్పుడైనా కొట్టానా, తిట్టానా చెప్పు ?"

"అదికాదోయ్; అన్నిటిలోనువ్వేముందు అంటావు. దేనిలోనూ నన్ను వెనక్కితోసేస్తూంటావు. ఇంకనేనెట్లా నీతో కలిసేదబ్బా" అనిశేషు జవాబిచ్చాడు.

బుల్లెయ్యకియిప్పుడు వాళ్ళిదరికి కలవకపోవటానికి కారణం తెలిసింది. తనలోపం అర్ధమయింది. అన్నింటిలోనూ తన పెత్తనం అందరి మీదా చూపించుకోవాలనుకుంటాడు. అదేవారిద్దరినీ కలవనివ్వటంలేదు.

"ఇకనుంచినేనెప్పుడూ అలాచెయ్యను ఇద్దరం జతగావుందాము యేం, శేషూ ?" అన్నాడు బుల్లెయ్య

శేషుఅంగీకరించేడు.

ఆ నాటినుంచీ యిద్దరూ ప్రాణ స్నేహంతో వుంటున్నారు. ఇప్పుడు కరణంగారి కుక్క వారిద్దరూ కలిసిపోవటంచూచి దూరం నుంచీ మొరగటమేకాని, దగ్గరకురాదు.

★ # స్థానిక ఇబ్బందుల తీర్చుటలో మహిళాసంఘాల తీవ్ర కృషి

పశ్చిమగోదావరిజిల్లాలో కొన్ని ప్రాంతాలలో ఘోషా మరీవిపరీతంగా ఉంటుంది. జాతీయోద్యమం, కమ్యూనిస్టు ఉద్యమం కొంతవరకు మహిళాలోకాన్ని కదల్చినా, మహిళా ఉద్యమం స్థిరపడి పెంపొందలేదు మళ్లానేడు అన్నిఅడ్డంకులనుదాటి ఇపుడిపుడే ఉద్యమం పెంపొందుతోంది.

స్త్రీలసామాజికస్థితి, హిందూలా సవరణ, పాకీదొడ్ల ఆవశ్యకత, వైద్యసౌకర్యాల ఆవశ్యకతను గురించి భీమవరం, తణుకు, నర్సాపురం తాలూకాలలో విరివిగా ప్రచారం జరిగింది. సీతాదేవి, వెంకాయమ్మ, సూర్యకాంతం, అన్నపూర్ణమ్మ, బంగారమ్మ గార్లు భీమవరం తణుకు నర్సాపురం తాలూకాలలో తిరిగి ప్రచారం చేశారు. నవుడూరు, కూడవల్లి, గొల్లలకోడేరు, వేంద్ర, పెనుమంట్ర, పాలమూరు, వెంప, శ్రీరామపురం, ఎలమంచిలి గ్రామాలలోని మహిళాసమస్యలను గురించి ప్రచారం చేశారు. భీమవరం, తణుకుతాలూకాలలో 13 గ్రూపుమీటింగులు పెట్టారు. 70 మందిని సభ్యురాండ్రగాచేర్చారు. నాల్గుస్థానిక సంఘాలు ఏర్పడ్డాయి. నర్సాపురం తాలూకాలో 3 గ్రామసంఘాలేర్పడ్డాయి.

ఈ ప్రచార ఫలితంగా నవుడూరులో తడకలతో పాకీదొడ్డికట్టిస్తామని పంచాయితీబోర్డు వాగ్దానంచేసింది. పాలకోడేరులో కూడ పాకీదొడ్డిని కట్టించే ప్రయత్నం జరుగుతోంది.

పాకీదొడ్లు కట్టించాలని, స్త్రీలకు వైద్య సౌకర్యాలేర్పరచాలని, ఇతర జిల్లాలలో కూడ యిలాగే ప్రచారం జరుగుతోంది. విశాఖపట్టణంలో పట్టణ ఆరోగ్యాన్ని కాపాడే మ్యునిసిపల్ కార్మికులకే దొడ్లులేవు. ఈవిషయమై సరోజినిగారు 180 మంది సంతకాలతో ఒకమహజరును హెల్తాఫీసరుకు పంపారు. ఇలాగే తగరపువలసలో కూడా 100 మంది సంతకాలుచేసి ఒకమహజరు పెట్టారు. జిల్లామహిళా ఆర్గనైజరు అన్నపూర్ణగారు దానిని జిల్లాబోర్డుకుపంపారు.

కృష్ణాజిల్లాలో కూడా అనేక గ్రామాలలో పాకీదొడ్లను కట్టించవలసినదని ఆందోళన చేస్తున్నారు. ఈ ఆందోళన ఫలితంగా దివి తాలూకాలో 2 గ్రామాలలో పాకీదొడ్లు కట్టించబడినాయి. బెజవాడలో సీతన్నపేట, లబ్బీపేట, సూర్యారావుపేట, గవర్నరుపేటలలో ఖాళీస్థలాలు చూచి మున్ముందు, పాకీదొడ్లు కట్టించుతామని మ్యునిసిపల్ కమీషనర్‌గారు వాగ్దానంచేశారు. ఇందుపల్లిలో అప్పారావుపేట జమీందారుగారి స్థలంకొరకు తాలూకా మహిళాసంఘంవారు రాయబారం వెళ్ళగా యిస్తామని వాగ్దానం చేశారు. కాటూరులోకూడ పంచాయితీబోర్డు ప్రెసిడెంటుగారు పాకీదొడ్డిని కట్టించడానికి వాగ్దానం చేశారు.

గుంటూరు జిల్లాలో గోవాడ మహిళా సంఘం పంచాయితీబోర్డుకు పెటీషను పెట్టగా బోర్డు అధ్యక్షులు చిల్లకంపకంచెలతో తాత్కాలికంగా ఒకపాకీదొడ్డి కట్టించుతామని వాగ్దానం చేశారు.

ఇలా స్థానిక ఇబ్బందులను తీర్చడానికి కృషిచేస్తూ మహిళాసంఘాలు స్త్రీలలో సాంఘిక, రాజకీయ చైతన్యాన్ని పెంపొందించుతున్నాయి.

బెంగాల్ కరువు నిధి వసూళ్ళు

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రధానకార్యదర్శి నండూరి ప్రసాదరావుగారు ఇట్లువ్రాస్తున్నారు:

బెంగాలు కరువు సహాయనిధికై కొన్ని గ్రామములనుండి మా ఆఫీసునకు యీక్రింది మొత్తములు వచ్చినవి.

మా. భాస్కరరావుగారిద్వారా	10— 0—0
కురుమద్దాలినుండి	5—10—0
నెల్లూరుజిల్లా రైతుసంఘంద్వారా	47— 4—0
నెల్లూరు తాలూకా రైతుసంఘంద్వారా	30— 0—0
ఆత్కూరుగ్రామంనుండి	21— 0—0
కోరాపుట్టిజిల్లా కూనవరంనుండి	5— 0—0
,, మోటు గ్రామయువజన సంఘంద్వారా	42— 2—0
బుక్కరాయసముద్రంనుండి	4— 7—0
కైకలూరుతాలూకా బాలసంఘం	2—12—0
గుడివాడతాలూకానుండి	10— 8—0
వెల్లంకి విశ్వేశ్వరరావుగారిద్వారా	8— 8—0
పెదముత్తేవి, కొండవరం, వేములమడ, కోసూరు, మూలపాలెం, మలంపల్లి నుండి	143— 0—0
వాడపల్లినుంచి	12— 0—0
	342— 3—0

ఇంకనూ కురుమద్దాలి నుండి బియ్యం 21 కుంచాలు, భట్లపెనుమర్రు నుండి బియ్యం 17 కుంచాలు, వడ్లు 8½ కుంచాలు వచ్చినవి. ఇందులో రు 334 లు బెంగాలు అసంబ్లీ అధ్యక్షులగు నౌషీర్ ఆలీగారి పేర పీపుల్సు రిలీఫ్‌కమిటీకి పంపబడ్డది. రు 4-4-0 మనియార్డరు ఖర్చులు, 1-15-0 బియ్యం మూటలగేజీపోను రు 2 లున్నూ, ధాన్యమున్నూ నిల్వవున్నది. రిలీఫ్‌కమిటీవారు విడివిడిగా రశీదులు పంపజాలమని రు 334 లకు రశీదులు పంపినారు. కాబట్టి విరాళము లిచ్చినవారందరికీ తెలియుటకై ఈ ప్రకటనను గావించుచున్నాను.

—నండూరి ప్రసాదరావు,
ప్రధానకార్యదర్శి.

ఆకలి పిలుపు

పంటపండిన, కరువు
పాడిగల్గిన, దప్పి
పాలబడి పోయినదిరా, సోదరా ;
భారతావని చూడరా

ప్రక్క రాయలసీమ,
పైన బెంగాలులో
కాటకము రగిలిందిరా, సోదరా !
కడుపు కన్నము లేదురా

అన్నాతురుల్ ప్రజలు
అడలిపోయేవేళ
విందారగింతువటరా ? సోదరా !
వేడుకలు చాలవటరా ?

చేయెత్తి ధర్మాలు
చేయగావలె బాబు !
వేయి రూకలుకాదురా సోదరా !
వేయినూకలు చాలురా

కలిగున్న దాతలో
ధనిక భూస్వాములో
గోతాలు తెరవాలిరా; సోదరా !
పాతరలు తవ్వాలిరా

మా తెల్గువాడనీ,
మా భారతీయుడని
దంభోక్తిలో కాదురా: సోదరా !
దాతవై ఆదుకోరా

కదలింపరా గుండె
కరగి ప్రవహింపనీ
మనిషి తెచ్చిన కరువురా, సోదరా !
మానవుడె తీర్చాలిరా

ఆకళ్ళ హారతుల
వాకిళ్ళకడ నిల్పి
రాకాసి దండుకటరా, సోదరా !
రహదారి [illegible]రుతువటరా ?

—కొనకళ్ళ వెంకటరత్నం, బి. ఏ.

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet - Bezwada.

END OF ISSUE